RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

నల్గొండ హైదరాబాద్ సంపుటి : 4. సంచిక :238 శనివారం 16 మే 2026 పేజీలు 8 వెల: రూ.1.00 epaper.manasakshi.in

## కాళేశ్వర క్షేత్రంలో సరస్వతీ అంత్య పుష్కరాలు



హైదరాబాద్: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరం వేదికగా సరస్వతీ నది అంత్య పుష్కరాలను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ పుష్కరాలలో పాల్గొనాల్సిందిగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ప్రజా భవన్ కు ప్రత్యేకంగా వచ్చి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ డైరెక్టర్ ఎం. హనుమంతరావు, ఇతర ఉన్నతాధికారులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను వేదోచ్ఛారణలతో ఆశీర్వదించారు. సరస్వతీ అంత్య పుష్కరాలను మే 21 నుంచి జూన్ 1 వరకు 12 రోజుల పాటు కాళేశ్వరంలో నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ సీఎంకు మంత్రి కొండా సురేఖ వివరించారు. మే 21న ఉదయం 5:43 గంటలకు తొలి పుష్కర స్నానంతో వేడుకలు ప్రారంభమవుతాయి.

# 2034 వరకు
# నేనే ముఖ్యమంత్రిని



- తరవాత జాతీయ రాజకీయాల్లోకి వెళతా
- రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యంగా పనిచేస్తా
- రాహుల్ తరవాత సెకండ్ ప్లేస్ ఆక్రమిస్తా
- సిఎం రేవంత్ రెడ్డి మరోమార్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 2034లో రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించి జాతీయ రాజకీయాల్లోకి వెళ్తానని చెప్పారు. అప్పటి వరకు తానే సీఎంగా ఉంటానన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే తన లక్ష్యమని చెప్పారు. జాతీయ మిగతా 2లో

కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తనకు చాలా చొరవ ఉందని పేర్కొన్నారు. తన గీత తాను దాటనని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ వేదికగా సీఎం మాట్లాడారు. టీడీపీలో పదేళ్లు పనిచేశానని.. సీఎం చంద్రబాబు ఇప్పటికి తనను గౌరవిస్తారని ప్రస్తావించారు.



## తెలంగాణ క్యాన్సర్‌పై అట్లాస్

**సిఎం రేవంత్‌కు అందించిన నోరి**

**ఎంతో ఉపయుక్తమైన సమాచారమని సిఎం కితాబు**

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిసి క్యాన్సర్ అట్లాస్ ఆఫ్ తెలంగాణ ను అందజేసిన ప్రభుత్వ సలహాదారు , ప్రముఖ క్యాన్సర్ వైద్యనిపుణులు నోరి దత్రాత్రేడు..
ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, సీఎంవో ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టియానా జెడ్ చోంగ్తూ .
పాల్గొన్నారు. తెలంగాణలో క్యాన్సర్ వ్యాధిపై సమగ్ర నివేదికను అందజేసిన నోరి దత్తాత్రేయుడిని అభినందించిన ముఖ్యమంత్రి. క్యాన్సర్‌పై పోరాటంలో నోరి దత్తాత్రేయుడు రూపొందించిన అట్లాస్ ఎంతో ఉపయోగకరమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. క్యాన్సర్ అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, వాటి కారణాలను అన్వేషించే అవకాశం ఈ నివేదిక ద్వారా లభిస్తుందన్నారు. నివేదికలో అందించిన డేటా ఆధారంగా క్యాన్సర్ అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక స్క్రీనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌కే పరిమితం కాకుండా, క్యాన్సర్ బాధితులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో కూడా ప్రత్యేక ఆస్పత్రులు ఏర్పాటు చేస్తామని అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర పక్రియ



- జూన్ 2న ఆదిలాబాద్ నుంచి రెండో విడత ప్రారంభం
- గూడులేని ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు
- జాయింట్ సర్వే తో భూ సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం
- పొరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- 3లో



## పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తి
# చేయాల్సిందే

**ఆందోళనలకు సిద్ధం అవుతున్న బిఆర్ఎస్ నేతలు**

**నర్లపూర్ నుంచి ఉదండాపూర్ వరకు పాదయాత్ర**

**మాజీమంత్రి శ్రీనివాసరెడ్డి వెల్లడి**

మహబూబ్‌నగర్:పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ నాయకులు పాదయాత్రకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి రైతాంగాన్ని, జిల్లా ప్రజలను ఆదుకోవాలనే సంకల్పంతో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నివాసంలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. మహబూబ్ నగర్ జిల్లా అత్యధికంగా వలస పోయిన జిల్లా. సాగునీరు ఇస్తే వలసలు తగ్గుతాయాని భావించి బీఆర్ఎస్ హయాంలో పాలమూరు ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేసి 90 శాతం పనులు పూర్తి చేశాం. పది శాతం పనులు పూర్తి చేస్తే రైతులకు సాగునీరు అందుతుంది. కానీ ఇప్పటికి మోటార్లు ఆన్ చేయడం లేదు. పాలమూరు ప్రాజెక్ట్ పూర్తి చేయాలని నర్లపూర్ నుంచి ఉదండాపూర్ వరకు పాదయాత్ర చేసి ప్రభుత్వం మెడలు వంచుతామని వెల్లడించారు. కేసీఆర్‌ను కలిసి పాదయాత్ర పై చర్చించి కార్యాచరణ ప్రకటిస్తామని, జూన్ నెలలోనే పాదయాత్ర ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు నరేందర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, అంజయ్య యాదవ్, మర్రి జనార్ధన్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్సీలు నవీన్ కుమార్ రెడ్డి, వాణి దేవి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు ఆంజనేయులు గౌడ్, వాల్య నాయక్, వెంకటేశ్వర్ రెడ్డి, ఇంతియాజ్, బీఆర్ఎస్ గద్వాల ఇన్‌ఛార్జ్ హనుమంతు నాయుడు తదితరులు పాల్గొన్నారు. పాలమూరు వ్యక్తి ముఖ్యమంత్రి అయి జిల్లాకు ఏమైనా చేస్తారని ఎక్కువ మంది ఓట్లు వేశారు. కానీ ఇప్పుడు పాశ్చతాపం పడుతున్నారని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. పాలమూరు ప్రాజెక్ట్ ద్వారా ఉమ్మడి జిల్లాలో 10 లక్షల ఎకరాలకు సాగునిరు ఇచ్చే అవకాశం ఉందని వివరించారు. ప్రాజెక్ట్ ను సందర్శించి పనులు పూర్తి చేసేందుకు పాలకులు దృష్టి పెట్టాలని సూచించారు. కాళేశ్వరం మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. జిల్లా మంత్రులకు ప్రాజెక్టులపై అవగాహన లేదని దుయ్యబట్టారు. పాలమూరు ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి సమీక్షా చేయాలని, ప్రతిపక్ష పార్టీ నాయకుల అభిప్రాయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. వడ్లు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడం లేదని విమర్శించారు.



## బండి భగీరథ ఫోక్సో కేసు

- సోషల్ మీడియాలో బాధిత బాలిక వివరాల ప్రచారం
- గోప్యతకు భంగం కలిగించడంపై పోలీసుల కేసులు

**బాధితురాలి గోప్యతకు భంగం కలిగిస్తే శిక్ష తప్పదంటూ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. సోషల్ మీడియాలో ఇలాంటి పోస్టులను షేర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.**


హైదరాబాద్: బండి భగీరథ్ పోక్సో కేసు మరో కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో బాధిత బాలిక, ఆమె తల్లిదండ్రుల ఫోటోలు, వీడియోలు వైరల్ చేసిన సోషల్ మీడియా నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్‌లోని కొన్ని ఛానళ్లు బాధిత కుటుంబం వివరాలు బహిర్గతమయ్యేలా ఫోటోలు, వీడియోలు ప్రసారం చేశాయి. ఇవి వైరల్‌గా మారడంతో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాలిక, ఆమె కుటుంబ వివరాలు బయటపెట్టిన వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యారు.
ఇప్పటికే పలు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ అకౌంట్లను గుర్తించి సంబంధిత యూఆర్ఎల్‌లను ఉన్నతాధికారులకు పంపించారు. ఖాతాలను నిర్వహిస్తున్న వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకునేందుకు రంగంలోకి దిగారు. బాధితురాలి గోప్యతకు భంగం కలిగిస్తే శిక్ష తప్పదంటూ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు.



2లో..

## ప్రధాని పొదుపు సూత్రంలో సుప్రీం

వారానికి రెండ్రోజులు వర్చువల్ విచారణ




2లో..

## పెట్రో, డీజిల్ ధరల పెరుగుదల

లీటర్‌పై కనీసంగా రూ.3 పెంపు

ధరలు పెంచుతూ ఆయిల్ కంపెనీల నిర్ణయం

## హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులు

**రైల్వేశాఖతో కలసి ప్రతిపాదనలు సిద్ధం చేయండి**

**అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు**



2లో..



2లో..

## తెలంగాణలో ఇప్పట్లో ఎన్నికలు లేవు

**సర్ ప్రక్రియను హడావిడిగా అమలు చేయడం తగదు**

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషన్‌కు పిసిసి వినతి**

# 2034 వరకు నేనే ముఖ్యమంత్రిని

రాజకీయాల్లోకి వెళ్లి రాహుల్ తర్వాతి స్థానంలో ఉంటానని వ్యాఖ్యానించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే రాహుల్ గాంధీ లక్ష్యమన్నారు. ఆయనకు ప్రధాని కావాలనే కోరిక లేదని.. ఆ పదవికి పోటీ పడాలని తాను ఒప్పించానని రేవంత్ చెప్పారు. గాంధీ కుటుంబానికి దేశం పట్ల విశ్వాసం ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తనకు చాలా చొరవ ఉందని పేర్కొన్నారు. తన గీత తాను దాటనని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ వేదికగా సీఎం మాట్లాడారు. టీడీపీలో పదేళ్లు పనిచేశానని.. సీఎం చంద్రబాబు ఇప్పటికి తనను గౌరవిస్తారని ప్రస్తావించారు. పార్టీని వదిలిపెట్టిన తర్వాత నాయకుల మధ్య మంచి సంబంధాలు ఉండటం చాలా అరుదని తెలిపారు.. పార్టీని వదిలిపెట్టే సమయంలో విజయవాడకు వెళ్లి చంద్రబాబుకు చెప్పి వచ్చానని గుర్తుచేశారు.. కాంగ్రెస్‌ను దేశంలో అధికారంలోకి తేవాలని రాహుల్ గాంధీకి లక్ష్యం ఉందని...కాని ప్రధాని కావాలన్న లక్ష్యం లేదని స్పష్ట చేశారు.



వికారాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ప్రధాని పదవి తీసుకోవాలని తానే రాహుల్ గాంధీకి చెప్పి ఒప్పించానని ప్రస్తావించారు. ఇప్పుడు జనం స్విగ్గి పాలిటిక్స్ కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి నుంచి ప్రధాని అభ్యర్థి రాహుల్ గాంధీనే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ముందు ప్రకటించి తర్వాత ఇండియా కూటమిని ఒప్పిస్తామని తెలిపారు. ఇండియా కూటమి తరుపున ఒక పాలసీ డాక్యుమెంటును తీసుకువచ్చి ప్రజలను తీర్పు ఇవ్వమని కోరతామని అన్నారు. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్‌కు అధికారం ఇస్తారని చెప్పుకొచ్చారు.. 2034 వరకు తాను తెలంగాణలోనే ఉంటానని.. ఈ ప్రజల కోసమే పనిచేస్తానని తెలిపారు. పదిశాతం జీడీపీని తెలంగాణ దేశానికి ఇచ్చేలా పనిచేస్తానని స్పష్టం చేశారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రినని చెప్పుకొచ్చారు. 2034 తర్వాత తాను ముఖ్యమంత్రిగా ఉండనని.. తర్వాత తరానికి అవకాశం ఇస్తానని తెలిపారు. దేశానికి కూడా సేవలందిస్తా అని.. తన అనుభవాన్ని దేశం కోసం పంచుతానని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసిన తర్వాత.. ఆయన ఏ బాధ్యతలు అప్పగించిన తీసుకుంటానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# పెట్రో, డీజిల్ ధరల పెరుగుదల




న్యూఢిల్లీ: ఊహించినట్లుగానే.. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. లీటరు పెట్రోల్‌పై సగటున రూ.3, డీజిల్‌పై రూ.3 పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. పెరిగిన ధరలు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచే అమల్లోకి వచ్చాయి. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న సంక్షోభం నేపథ్యంలో.. ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరిగాయి. అయినప్పటికీ.. ప్రభుత్వరంగ చమరు కంపెనీలు దాదాపు 11 వారాల పాటు ఇంధన ధరలను స్థిరంగా ఉంచాయి. అయితే, అవి తీవ్ర ఆర్థికఒత్తిళ్లు ఎదుర్కొంటున్న నేపథ్యంలో.. లీటరుకు రూ.3 పెంచి వాహనదారులపై కొంత భారాన్ని మోపాయి. 2022 ఏప్రిల్ నుంచి పెట్రోల్, డీజిల్ ధరలు దాదాపు మారలేదు. అయితే, లోక్‌సభ ఎన్నికలకు ముందు 2024 మార్చిలో లీటరుకు రూ.2 చొప్పున తగ్గించాయి. తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఇంధన ధరలు పెరుగుతాయంటూ ఇటీవల పెద్దఎత్తున ప్రచారం జరిగింది. అయితే, సరిపడా నిల్వలు ఉన్నాయంటూ కేంద్రం వాటిని ఎప్పటికప్పుడు తోసిపుచ్చుతూ వచ్చింది. ఈ క్రమంలో ధరలు పెంచడం

గమనార్హం. కాగా.. ఈ ప్రకటనలకు ముందే ఇంధన ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందనే వార్తలు దేశంలోని వాహనదారులను ఆందోళనకు గురిచేశాయి. దీంతో పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరారు. ఈ క్రమంలో కొన్ని బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. సీఎన్‌జీ వాహనదారులకు కూడా గ్యాస్ కంపెనీలు షాకిచ్చాయి. కిలో సీఎన్‌జీని రూ.2 చొప్పున పెంచాయి. ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్‌పై రూ3.29, డీజిల్‌పై రూ.3.14, తెలంగాణలో పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున ఆయిల్ కంపెనీలు పెంచాయి. పెట్రోల్ ధరలు: దిల్లీలో రూ.97.77, కోల్‌కతాలో 108.74, ముంబయిలో 106.68 , చెన్నైలో 103.67 (?2.83)గా ఉండనున్నాయి. ఇక డీజిల్ ధరలు: దిల్లీలో 90.67, కోల్‌కతాలో 95.13, ముంబయి 93.14, చెన్నైలో 95.25గా ఉండనున్నాయి. దాంతో దేశంలోని ప్రధాన మెట్రో నగరాల్లో వీటి ధరలు మారాయి. పశ్చిమాసియాలో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచంలో ముడి చమురు ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచాలని ఆయిలు కంపెనీలు నిర్ణయించాయి. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ మాసాల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన సంగతి తెలిసిందే.

ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్‌పై రూ.3.29, డీజిల్‌పై రూ.3.14పై పెంచాయి. తెలంగాణలో పెట్రోల్, డీజిల్‌పై రూ.3 చొప్పున ధరలు పెంచాయి.

# ఉన్నావ్ దోషి కుల్దీప్ సింగ్‌కు ఎదురుదెబ్బ

న్యూఢిల్లీ: ఉన్నావ్ అత్యాచారం కేసులో జీవితఖైదు పడిన భాజపా బహిష్కృత నేత కుల్దీప్ సింగ్ సెంగర్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. సెంగర్ జైలు శిక్షను నిలిపివేస్తూ గతంలో దిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను.. తాజాగా అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ పిటిషన్‌పై మరోసారి విచారణ జరపాలని హైకోర్టును సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. దిల్లీ హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీతో కూడిన ధర్మాసనం శుక్రవారం మరోసారి విచారణ జరిపింది. ఈ సందర్భంగా తనను దోషిగా తేల్చడం, యావజ్జీవ కారాగార శిక్ష విధించడంపై సెంగర్ వేసిన అప్పీల్‌ను రెండు నెలల్లోగా పరిష్కరించాలని హైకోర్టును ఆదేశించింది. ఒకవేళ దోషిగా తేల్చడంపై నిర్ణయం తీసుకోలేకపోతే.. యావజ్జీవ శిక్షను నిలిపివేయాలని కోరుతూ అతడు దాఖలు చేసిన పిటిషన్‌పైనైనా ఉత్తర్వులు ఇవ్వాలని తెలిపింది. ఈ కేసు అర్హతలపై తాము ఎలాంటి అభిప్రాయం వ్యక్తం చేయడం లేదని, హైకోర్టు కొత్తగా విచారణ కొనసాగించవచ్చని పేర్కొంది. పోక్సో కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఒక ఎమ్మెల్యేను ప్రభుత్వ ఉద్యోగిగా పరిగణించవచ్చా, లేదా అనే అంశాన్ని కూడా పునఃపరిశీలించాలని సీజేఐ హైకోర్టుకు సూచించారు. 2017లో ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఉన్నావ్ ప్రాంతానికి చెందిన ఓ మైనర్ బాలికను కిడ్నాప్ చేసి, అత్యాచారానికి పాల్పడ్డారని కుల్దీప్ సింగ్ సెంగర్‌పై అభియోగాలు నమోదయ్యాయి. దీనిపై విచారణ జరిపిన ట్రయల్ కోర్టు.. సెంగర్‌ను దోషిగా తేలుస్తూ జీవితఖైదు విధించింది. ఆ తర్వాత సుప్రీం ఆదేశాలతో ఈ కేసు ఉత్తర్‌ప్రదేశ్‌లోని ట్రయల్ కోర్టు నుంచి దిల్లీ హైకోర్టుకు బదిలీ అయ్యింది. దీనిపై గతేడాది చివర్లో విచారణ జరిపిన దిల్లీ హైకోర్టు సెంగర్ శిక్షను నిలిపివేస్తూ తీర్పు వెలువరించింది. కోర్టు తీర్పును బాధితురాలి తరఫు న్యాయవాదులు, సీబీఐ అధికారులు సుప్రీంలో సవాల్ చేశారు. దీనిపై గతంలో విచారణ జరిపిన న్యాయస్థానం.. సెంగర్ విడుదలపై స్టే విధించింది. తాజాగా హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేసింది.

# హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులు



హైదరాబాద్: హైదరాబాద్ కేంద్రంగా ప్రతిపాదిత హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. తెలంగాణ ప్రభుత్వం, కేంద్ర రైల్వే శాఖ భాగస్వామ్యంతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు రిపోర్టులు, ప్రాజెక్టు అమలులో అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో కలసి పనిచేయాలని, ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, కనెక్టివిటీ, మౌలిక వసతుల అభివృద్ధి, ఇతర అంశాలపై తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ నుండి ముంబై, చెన్నై, బెంగళూరు ప్రధాన నగరాలకు అనుసంధానించే హై స్పీడ్ రైల్ ప్రాజెక్టు వలన తెలంగాణ రైజింగ్ 2047 ఎకనామిక్ గ్రోత్ కారిడార్ గా అభివృద్ధి చెందే అవకాశం ఉందని సి.ఎస్ పేర్కొన్నారు. దేశంలో వేగవంతమైన రవాణా వ్యవస్థకు హై స్పీడ్ రైలు ప్రాజెక్టు నిలుస్తుందని, ప్రజల భవిష్యత్ అవసరాలకు, పారిశ్రామిక, ఐటి, పర్యాటక రంగాలలో అభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ ఉపకరిస్తుందని సి.ఎస్ తెలిపారు. హైదరాబాద్, పూనే,ముంబై హై స్పీడ్ రైల్ మార్గానికి సంబంధించి డి.పి.ఆర్ సిద్ధం అయ్యిందని రైల్వే అధికారులు తెలిపారు. సూమారు 671 కి. మీటర్ల మార్గానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని, తెలంగాణ రాష్ట్రంలో 93 కి. మీటర్ల మేరకు భూ సేకరణ అవసరం ఉంటుందని, అదేవిధంగా హైదరాబాద్ – బెంగళూరు కారిడార్, హైదరాబాద్– చెన్నై కారిడార్ లో సూమారు 123 కి.మీటర్ల నిడివిలో భూసేకరణ అవసరమని, కోకాపేట, శంషాబాద్ ప్రాంతాలలో రైల్వే డిపోలకు కొంత భూసేకరణ చేయాలని అధికారులు పేర్కొన్నారు. వీటికి సంబంధించి రోడ్లు, భవనాల శాఖ, హెచ్.యం.డి.ఎ, జీఎంఆర్ ఎయిర్ పోర్టు అధికారులు కేంద్ర రైల్వే ప్రాజెక్టు అధికారులతో సమన్వయం చేసుకొని హై స్పీడ్ రైలు ప్రాజెక్ట్ కు సహకరించాలని సి.ఎస్ అన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, నవీన్ మిట్టల్, ఊఓఆం మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, కేంద్ర రైల్వే శాఖ అధికారులు, జీఎంఆర్ ఎయిర్ పోర్టు అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఇప్పట్లో ఎన్నికలు లేవు



హైదరాబాద్: ఎన్ఐఆర్‌ను హడావిడిగా చేయాల్సిన అవసరం లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. సర్ అంశంపై పీసీసీ బృదం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించింది. అనంతరం మహేశ్‌గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ వల్లే బెంగాల్‌లో రాజకీయ సమీకరణలు మారాయన్నారు. గెలవాల్సిన పార్టీలు ఓడిపోయాయి. తెలంగాణలో వచ్చే రెండేళ్లలో ఎలాంటి ఎన్నికలు లేవు. ఎస్ఐఆర్‌ను హడావిడిగా చేయాల్సిన అవసరం లేదు. ఆ పక్రియను ఏడాదిన్నరపాటు జాగ్రత్తగా చేయాలని ఇసిని కోరామని వెల్లడించారు.జనగణన పక్రియ ఇప్పటికే జరుగుతోంది. జనగణనతో పాటే ఎస్ఐఆర్ నిర్వహిస్తే సిబ్బందిపై ఒత్తిడి పెరుగుతుంది. ఎస్ఐఆర్‌లో ఓటు తొలగిస్తే దరఖాస్తు చేసుకునే గడువు 3 నెలలకు పెంచాలన్నారు. ప్రత్యక్షంగా 3–4 సార్లు బీఎల్‌వోలు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటు తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఈసీని కలిసిన వారిలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

# ఎన్నికలు కాగానే పెటరో ధరలు పెంచారు

హైదరాబాద్:ఎన్నికలు పూర్తి కాగానే పెట్రోల్ ధరలు పెంచి బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలను మోసం చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశంలో నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యే వరకు అందరూ ఊహించిన విధంగా పెట్రోల్ డీజిల్ పెంచకుండా ఆపారన్నారు. ఎన్నికలు పూర్తికాగానే ముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకారం కూడా కాకముందే దేశ ప్రజలకు ముఖ్యంగా తెలంగాణ ప్రజలకు పెట్రోల్ ధరలు పెంచి మరోసారి అన్యాయం చేసిందని వెల్లడించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ పెట్రోల్ ధరలు పెరగవని చాలాసార్లు అన్నారని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్రోల్ ధరలు పెంచిందని గుర్తు చేశారు.గతంలో యూపీఏ ప్రభుత్వం నయా పైసా పెంచక ముందే గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోడీ అపహాస్యం చేసే విధంగా వ్యవహరిస్తుండే అని చెప్పారు. మూడు రోజుల క్రితం హైదరాబాద్ పర్యటనలో పెట్రోల్, డీజిల్ తక్కువ వాడండి బంగారం కొనవద్దు, నూనె తక్కువ వాడాలి అన్నప్పుడే నడ్డివిరుస్తారని అనుమానం వచ్చిందన్నారు. ఆరు నెలల స్టాక్ ఉందని చెప్పారు. యుద్ధం కారణం చూపుతున్నారని.. యుద్ధం ఈరోజు రాలేదు.. ఇప్పటి నుండో ఉందన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలపై కాంగ్రెస్ పార్టీ అందరం కలిసి వ్యతిరేకిస్తున్నామని.. పెట్రోల్ ధరలపై బీజేపీ నేతలు స్పందించి ముక్కు నేలకు రాయాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# ప్రధాని పొదుపు సూత్రంలో సుప్రీం

## వారానికి రెండ్రోజులు వర్చువల్ విచారణ



న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో సంక్షోభం కారణంగా ఇంధనం వాడకాన్ని తగ్గించుకోవాలని దేశ ప్రజలకు ప్రధాని మోదీ సూచించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సుప్రీం కోర్టు కూడా పొదుపు చర్యలు చేపట్టింది. వారానికి రెండు రోజులు సోమ, శుక్రవారం పూర్తి స్థాయిలో వర్చువల్ విధానంలో విచారణ జరపాలని నిర్ణయించింది. అంతేకాదు, మంగళవారం నుంచి గురువారం వరకు హైబ్రిడ్ విధానంలో విచారణ చేపడతామని, కక్షిదారులు వీలును బట్టి ఎలాగైనా పాల్గొనవచ్చని పేర్కొంది. ఈ మేరకు సుప్రీం కోర్టు రిజిస్ట్రీ సర్క్యులర్ జారీ చేసింది. కొత్త ఏర్పాట్ల ప్రకారం.. ఇంధనం పొదుపులో భాగంగా న్యాయమూర్తులు కూడా కార్ పూలింగ్ ను ప్రోత్సహించాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు సుప్రీం కోర్టు

వెల్లడించింది. రోజువారీ కార్యకలాపాలకు ఎటువంటి ఆటంకం లేకుండా చూసుకోవడంతో పాటు ప్రతి రిజిస్ట్రీ లేదా సెక్షన్‌లోని 50 శాతం సిబ్బందికి వారానికి గరిష్ఠంగా రెండు రోజులు వర్క్–ఫ్రం–హోమ్‌కు అనుమతించాలని సూచించింది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరుగుతుండటంతో ఇంధనాన్ని పొదుపుగా వినియోగించుకోవాలని, అనవసర ఖర్చులు తగ్గించుకోవాలని ప్రధాని మోదీ ఇటీవల పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ఇప్పటికే పలువురు ముఖ్యమంత్రులు, ప్రముఖులు భద్రతా శ్రేణిలో వాహనాలను తగ్గించుకుంటున్నారు.

# ట్రంప్ కుంపటితో ఆర్థక రంగం కుదేలు !

ఇరాన్‌పై దాడితో ప్రపంచ దేశాలను ప్రమాదంలో పడేసిన ట్రంప్ ఇంకా మేల్కొనలేదు. తనవల్ల ప్రపంచం అతలాకుతలం అయ్యిందే అన్న కించిత్ చింతన కూడా కానరావడం లేదు. పైపచ్చు..ఇరాన్‌ను భూమండలం మీద లేకుండా చేస్తామని కూడా ప్రకటించారు. ఇరాన్ సంగతి ఎలా ఉన్నా...భారత్ లాంటి దేశాలు చమరు ధరలతో విలవిల్లాడుతున్నాయి. ఆర్థిక సంక్షోభం తప్పేట్లుగా లేదు. చమురు రవాణా ఆగిపోవడంతో పాటు, ముడి చమురు ధరలు పెరగడంతో నానాయాతన పడాల్సి వస్తోంది. తాజాగా భారత్‌లో పెట్రీ, డీజిల్ దలరు పెరిగాయి. ఈ పెరుగుదల ఒక్క ఇంధనంపైనే ఉండదు. ఇకనుంచి అన్నిరంగాల పై దీని ప్రభావం పడుతుంది. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతాయి. విమానయాన రంగం ఇప్పటికే గగనకుసుమమైంది. ఇది మరింత ప్రమాదంలో పడనుంది. వెరసి సామాన్యుల బతుకులు భారం కానున్నాయి. పొదుపు మంత్రం ప్రకటించిన ప్రధాని మోడీ కాన్వాయ్‌లను తగ్గించారే తప్ప, అసలు పొందుపు విషయంలో మాట్లాడడం లేదు. దేశంలో ప్రజాప్రతినిధుల దుబారాను తగ్గించే ప్రయత్నాలపై ఎవ్వరు కూడా మాట్లాడడం లేదు. దీనికితో తోడు ఈ సంక్షోభం దృష్ట్యా ఐటి కంపెనీల్లో ఉద్యోగాల కోతలు మొదలయ్యాయి. రిక్రూట్‌మెంట్లు తగ్గాయి. ప్రధాని మోడీ ఇచ్చిన వర్క్‌ఫ్రమ్ హోమ్ విధానం అమలు సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. కరోనా సమయంలో విధిలేక ఆఫీసులు మూసుకున్న ఐటి కంపెనీలు ఇప్పుడు ఉద్యోగులను వర్క్‌ఫ్రమ్ హోమ్‌కు పరిమితం చేయదల్చుకోలేదు. దేశంలో పెరుగుతున్న ఇంధన వినియోగాన్ని తగ్గించి, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక కీలక ప్రతిపాదనను ముందుకు తీసుకువచ్చారు. ఉద్యోగులు వీలైనంత వరకు ఇంటి నుండే పని చేసే విధానాన్ని పాటించాలని ఆయన సూచించారు. ఈ నేపథ్యంలో, దేశీయ ఐటీ హబ్‌లలో ఒకటైన హైదరాబాద్‌పై ఈ నిర్ణయం ఎలాంటి ప్రభావం చూపుతుందనే అంశంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం సుమారు 9 లక్షల మంది ఐటీ ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరిలో మెజారిటీ ఉద్యోగులు తమ కార్యాలయాలకు చేరుకోవడానికి ప్రతిరోజూ సగటున 50 కిలోమీటర్ల మేర ప్రయాణిస్తున్నారు. ఈ సుదీర్ఘ ప్రయాణం వల్ల అటు ట్రాఫిక్ సమస్యలు పెరగడమే కాకుండా, భారీగా ఇంధనం ఖర్చవుతోంది. ప్రధాని సూచన మేరకు వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని అమలు చేస్తే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. హైదరాబాద్ ఐటీ రంగంలో ఈ విధానం వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలపై ప్రాథమిక అంచనాలు వెలువడ్డాయి. నగరంలోని మొత్తం ఐటీ ఉద్యోగులలో కనీసం సగం మంది, అంటే సుమారు 4.5 లక్షల మంది వారానికి కేవలం మూడు రోజులు ఇంటి నుండి పని చేసినా అద్భుతమైన ఫలితాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల నెలకు దాదాపు 140 కోట్ల రూపాయల విలువైన ఇంధనం ఆదా అయ్యే అవకాశం ఉందని అంచనా. ఇది దేశీయ ఆర్థిక వ్యవస్థకు పెద్ద ఊరటనిస్తుందని భావిస్తున్నారు. ఇలా ఒక్కో నగరాన్ని తీసుకుంటే గణనీయమైన మార్పులు ఉంటాయని అంటున్నారు. కోవిడ్ సమయంలో వర్క్ ఫ్రమ్ హోమ్ విధానం విజయవంతంగా అమలు జరిగినప్పటికీ, ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఐటీ కంపెనీలు ఈ విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నాయి. పెద్ద కంపెనీలు ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి చూస్తుండగా, కొన్ని చిన్న స్థాయి సంస్థలు మాత్రం ఈ విధానం వల్ల తమ ఉత్పాదకత దెబ్బతింటుందని లేదా ఇతర నష్టాలు వస్తాయని ఆందోళన చెందుతున్నాయి. ప్రభుత్వం నుండి స్పష్టమైన మార్గదర్శకాలు వస్తే తప్ప ఈ విషయంలో క్లారిటీ వచ్చేలా లేదు. కేవలం వర్క్ ఫ్రమ్ హోమ్ మాత్రమే కాకుండా, పెట్రోల్ , డీజిల్ వాహనాల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలను

ప్రోత్సహించడం కూడా అత్యవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ఇంటి నుండే పని చేయడం వల్ల ఇంధన దిగుమతులు తగ్గి, అంతర్జాతీయ మార్కెట్‌లో భారత రూపాయి విలువ పెరగడానికి తోడ్పడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు దేశ ఆర్థిక భవిష్యత్తుకు ఈ 'వర్క్ ఫ్రమ్ హోమ్' విధానం ఒక కీలక మలుపు కానుంది. ఇకపోతే ఆర్థిక సంక్షోభం కారణంగా అనేక ఐటి కంపెనీలు కుదింపు మోజులో పడ్డాయి. ఎడాపెడా ఉద్యోగులను తొలగిస్తున్నాయి. గత నెలలో ప్రపంచవ్యాప్తంగా 30,000 మంది ఉద్యోగులను తొలగించిన అంతర్జాతీయ టెక్నాలజీ కంపెనీ ఒరాకిల్.. తాజాగా మరో షాకిచ్చింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) వంటి పలు ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీల్లో క్యాంపస్ ప్లేస్‌మెంట్ పక్రియ ద్వారా విద్యార్థులకు జారీ చేసిన జాబ్ ఆఫర్ లెటర్లను, ప్రీ–ప్లేస్‌మెంట్ ఆఫర్ల (పీపీఓ)ను కంపెనీ రద్దు చేసింది. ఒరాకిల్ తాజా నిర్ణయంతో ప్రభావితమైన కాలేజీల్లో ఎన్ఐటీ వరంగల్, వీఎన్ఐటీ నాగ్‌పూర్, ఐఐటీ హైదరాబాద్, ఐఐటీ రూర్కీ, ఐఐటీ బీహెచ్‌యూ కూడా ఉన్నాయి. ఆఫర్ లెటర్ల రద్దు విషయాన్ని కంపెనీ ఈ వారంలోనే విద్యార్థులకు వెల్లడించింది. దాంతో వారు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఎందుకంటే, చాలావరకు ఇంజనీరింగ్ కాలేజీలు ప్రాంగణ నియామకాల విషయంలో ఒక విద్యార్థి– ఒక ఉద్యోగం విధానాన్ని అనుసరిస్తున్నాయి. అంటే, క్యాంపస్ రిక్రూట్‌మెంట్ పక్రియలో ఒక కంపెనీ నుంచి జాబ్ ఆఫర్ అందుకున్న విద్యార్థికి ఇతర కంపెనీల ఆఫర్లను దక్కించుకునే అవకాశం ఉండదు. దాంతో ఒరాకిల్ ఆఫర్ కోల్పోయిన వారిప్పుడు కొత్త ఉద్యోగం కోసం అన్వేషించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అమెరికన్ టెక్నాలజీ దిగ్గజాల్లో ఒకటైన సిస్కో కూడా భారీగా ఉద్యోగాల కోతకు సిద్ధమైంది. వ్యాపార పునర్వ్యవస్థీకరణలో భాగంగా సిబ్బంది సంఖ్యను దాదాపు 4,000 మేర తగ్గించుకునే ఆలోచనలో ఉన్నట్లు సంస్థ ప్రకటించింది. ఈ విషయాన్ని ప్రభావిత సిబ్బందికి నేరుగా తెలియజేయడం జరుగుతుందని కంపెనీ పేర్కొంది. సిస్కో కూడా తన పెట్టుబడులను కృత్రిమ మేధ (ఏఐ)తో పాటు వేగంగా వృద్ధి చెందుతున్న ఇతర విభాగాల వైపు పెట్టుబడులను మళ్లించే ప్రయత్నాల్లో ఉంది. మైక్రోసాఫ్ట్‌పరమైన వృత్తి నిపుణుల సోషల్ నెట్‌వర్కింగ్ ఎ÷–లాట్‌ఫామ్ లింక్డ్ఇన్ సైతం ఉద్యోగులను తగ్గించుకునే ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలిసింది. వృద్ధి చెందుతున్న విభాగాలపై దృష్టిపెట్టేందుకు సిబ్బంది పునర్వ్యవస్థీకరించాలను కుంటున్న కంపెనీ.. అందులో భాగంగా 5 శాతం ఉద్యోగాలకు కోత పెట్టాలనుకుంటోందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. లింక్డ్ఇన్‌లో ప్రపంచవ్యాప్తంగా 17,500 ఉద్యోగులు పనిచేస్తున్నారు. మొత్తంగా ట్రంప్ పెట్టిన కుంపటి ఇప్పట్లో చల్లారేలా లేదు. ప్రపంచ ఆర్థిక స్థితిని ఎంతగా దిగజారుస్తుందో ఇప్పుడే చెప్పలేం. భారత్ ఆర్థిక వ్యవస్థపై మాత్రం తీవ్ర ప్రభావం పడడం ఖాయమని చెప్పవచ్చు.

# ఆత్మహత్యలు కావు..

# వ్యవస్థలు చేసిన హత్యలు

న్యూఢిల్లీ: నీట్ పరీక్షల రద్దుతో ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థులవి వ్యవస్థలు చేసిన హత్యలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నీట్ పరీక్షలకు సంబంధించిన ఆత్మహత్య ఘటనలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల కుంభకోణాలు, అవినీతి కారణంగా విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతోందని ఆరోపించారు. సోషల్ మీడియా వేదికగా రాహుల్ గాంధీ పోస్టు పెట్టారు. లఖింపూర్ ఖేరీకి చెందిన 22 ఏళ్ల హృతిక్ మిశ్రా చివరిసారిగా 'నేను ఇకపై పోటీ పరీక్షలు రాయను' అని చెప్పిన మాటలను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ భావోద్వేగానికి గురయ్యారు. మూడోసారి నీట్ పరీక్ష రాస్తున్న హృతిక్, పరీక్ష రద్దు కావడంతో తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడని పేర్కొన్నారు. అలాగే ఉనీజీలో కూడా నీట్ పరీక్ష రాసిన మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తుచేశారు. ఈ ఘటనలు కేవలం ఆత్మహత్యలు కావని, అవినీతి వ్యవస్థ చేసిన హత్యలని రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పరీక్ష చేతిలో విద్యార్థులు ఓడిపోలేదు.. అవినీతి వ్యవస్థ చేతిలో బలయ్యారని అన్నారు. 2015 నుంచి 2026 వరకు దేశవ్యాప్తంగా 148 పరీక్షల కుంభకోణాలు వెలుగుచూశాయని ఆయన ఆరోపించారు. వాటిలో 87 పరీక్షలు రద్దయ్యాయని, దాదాపు 9 కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రభావితమైందని పేర్కొన్నారు. ఈ 148 కుంభకోణాల్లో కేవలం ఒక్కరికే శిక్ష పడిందని, సీబీఐ 17 కేసులు, ఈడీ 11 కేసులు నమోదు చేసినప్పటికీ ఎవరూ బాధ్యత వహించలేదని విమర్శించారు. ప్రత్యేకంగా నీట్, ఏఐపీఎంటీ మరియు ఇతర వైద్య ప్రవేశ పరీక్షల్లోనే 15 కుంభకోణాలు జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ వ్యవహారాల్లో బాధ్యులైన అధికారులు, మంత్రులు రాజీనామా చేయకపోవడం అత్యంత సిగ్గుచేటని అన్నారు. కొందరిని తొలగించినట్లు చూపించి, తిరిగి ఉన్నత పదవుల్లో నియమిస్తున్నారని ఆరోపించారు. మోసానికి సహకరించే వారికి బహుమతులు లభిస్తుండగా, పరీక్షలు రాసే పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారు అంటూ కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రధాని మోడీని ఉద్దేశించి, మీలో జవాబుదారీతనం మేల్కొనడానికి ఇంకా ఎంతమంది హృతిక్‌లు కావాలని ప్రశ్నించారు. విద్యార్థుల బాధ తన బాధ అని, వారి భవిష్యత్తును దోచుకున్న వారు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉంటుందని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఎంత కాలం పట్టినా సరే, ఎవరినీ వదిలిపెట్టం.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ




హైదరాబాద్: పేద కుటుంబానికి సొంత ఇల్లు అనేది కేవలం నివాసం మాత్రమే కాదని, అది వారి ఆత్మగౌరవానికి, భద్రమైన భవిష్యత్తుకు ప్రతీకని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంతరెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరును నిరంతరం కొనసాగించే పక్రియగా చేపట్టిందన్నారు. గూడులేని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు సమకూర్చడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇవ్వని విధంగా ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో పేదల ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి తెలంగాణా ప్రభుత్వం దేశానికి తలమానికంగా నిలిచిందన్నారు. రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై జిల్లాల వారీగా ప్రజా ప్రతినిధులతో నిర్వహిస్తున్న సమావేశాల్లో భాగంగా శుక్రవారం నాడు హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలకు చెందిన ఇన్ ఛార్జి మంత్రులు, జిల్లా మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్టు, హౌసింగ్ డిపార్ట్ మెంట్ అధికారులతో మంత్రిగారు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఖమ్మం ఇన్ ఛార్జి మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రులు అనసూయ సీతక్క, కొండా సురేఖ , పొన్నం ప్రభాకర్, పార్లమెంటు సభ్యులు వేం నరేందర్ రెడ్డి, పి.బలరాం నాయక్, కడియం శ్రీహరి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరును విజయవంతంగా పూర్తి చేసి లక్షలాది పేద కుటుంబాల సొంత ఇంటి కలలను నెరవేర్చామని తెలిపారు. 3 లక్షలకు పైగా ఇండ్లను మంజూరు చేయగా, దాదాపు 2.90 లక్షల వరకు గ్రౌండింగ్ కాగా, ఇందులో ఇప్పటికే సుమారు 50 వేల గృహ ప్రవేశాలు కూడా జరిగాయని, అలాగే మరో రెండు లక్షలకు పైగా ఇండ్ల నిర్మాణం పనులు వివిధ దశల్లో ఉన్నాయని మరో రెండు నెలల్లో పూర్తి అవుతాయని తెలిపారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయగా , ఐటిడిఏ ప్రాంతాల్లోని నియోజకవర్గాలకు అదనంగా ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు. వచ్చే నెల రెండో తేదీన ఆదిలాబాద్ జిల్లాలో రెండో విడత ఇండ్ల మంజూరు కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని ఇది ఇంతటితో ఆగిపోదని అర్హులైన ప్రతి లబ్దిదారునికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే వరకు మూడవ, నాలుగవ విడతలుగా ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందన్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇరవై వేల వరకు ప్రభుత్వం నుంచి సహాయం పొందిన వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ పైలట్ గ్రామాల్లో ఆరువందలకు పైగా చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇండ్లను నిర్మించిన వారి బిల్లులను క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. పేదవాడు తాను నివశిస్తున్న పూరి గుడిసె స్థానంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటే , తమ ల్యాండ్ అంటూ ఫారెస్ట్ అధికారులు గానీ, సింగరేణి యాజమాన్యం కానీ అడ్డుపడొద్దని చెప్పారు. ఇండ్ల బేస్ మెంట్ కోసం చెరువులు, కుంటల నుంచి మట్టిని తరలిస్తే రెవెన్యూ,

పోలీసు అడ్డు చెప్పకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నుంచి పేదల కోసం భూములను సేకరించి పట్టాలిచ్చారనీ , ఇందులో ఇంకా కొంత భూమి మిగిలే ఉందని దీనిని గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, రెవెన్యూ విభాగానికి సంబంధించి క్షేత్ర స్థాయిలోని స్థితిగతులపై ప్రజాప్రతినిధుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోడానికి, ఆయా నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలను తక్షణం పరిష్కరించే చర్యలు తీసుకునే క్రమంలోనే సమావేశాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజా ప్రతినిధుల సూచనలకు అనుగుణంగా వచ్చే నెలలో ప్రారంభం కానున్న ఇందిరమ్మ ఇండ్ల 2 విడత కార్యక్రమంలో అవసరమైన మార్పులు చేర్పులు చేస్తామన్నారు. ÷ఎఖ్యంగా ఈ నెలాఖరుకల్లా వివిధ నిర్మాణ దశల్లో ఉన్న 2 బిహెచ్ కె ఇండ్లన్నిటికీ లబ్దిదారుల ఎంపికను పూర్తి చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందన్నారు. ఈ విషయంలో ఎటువంటి రాజీ పడకుండా, పూర్తి పారదర్శకంగా అర్హులైన నిరుపేదలకే లబ్ది చేకూరేలా చూడాలని స్పష్టం చేసారు. డబుల్ బెడ్ రూం కాలనీల్లో కనీస మౌలిక సదుపాయాలైన విద్యుత్, మంచినీరు, డ్రైనేజి వంటి వాటి పనులను వెంటనే పూర్తి చేయాలని, నిర్మాణంలో ఉన్న కాలనీల్లో టవర్ ను యూనిట్‌గా తీసుకుని , లబ్దిదారుల అసోసియేషన్ ల ద్వారా పనులు వేగవంతం అయ్యేలా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను వీలైనంత వరకు సమీప ప్రాంతాల్లోనే అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ÷ూష్ట్రంలో ప్రధానంగా ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో ఎక్కువ మొత్తంలో అటవీభూములున్నాయని, రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాల మధ్య చాలా సరిహద్దు వివాదాలు ఉన్నాయని మంత్రి అన్నారు. రెండు విభాగాలు జాయింట్ సర్వే నిర్వహించి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. దీంతో పాటు పట్టా భూములు, రెవెన్యూ, ఫారెస్టు మధ్య కూడా వివాదాలు ఉన్నాయని ప్రభుత్వం ఇటీవల కొనుగోలు చేసిన రోవర్స్ తో సర్వే నిర్వహించి భూ వివాదాలకు ముగింపు పలకాలని ఆదేశించారు. సమావేశాల్లో హౌసింగ్ సెక్రటరీ వి.పి. గౌతం, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజి రాజీవ్ గాంధీ హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయ వనరుల పెంపుపై స్థానిక సంస్థలు దృష్టి సారించాలి




**రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య**

**సూర్యాపేట మే 15 మనసాక్షి**

స్థానికంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ, ఆదాయ వనరులను పెంపొందించుకునే దిశగా స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సూచించారు. అనవసర వ్యయాన్ని తగ్గించుకుని, ఆదాయ వనరుల ద్వారా రాబడిని పెంచుకున్నప్పుడే స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. సూర్యాపేట సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో శుక్రవారం తూర్పు తెలంగాణా ప్రాంతీయ స్థానిక సంస్థల సదస్సు నిర్వహించారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులతో రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్య కార్యదర్శి కాత్యాయని దేవి, సభ్యురాలు సుజానా యాదవ్, సభ్యుడు ఎస్.సుధీర్ రెడ్డిలతో కలిసి చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సమీక్ష నిర్వహించారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తమతమ జిల్లాలలో స్థానిక సంస్థల పనితీరు గురించి చైర్మన్ కు వివరించారు. నగర పాలక సంస్థలు, మున్సిపల్ పట్టణాలు,గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, తడి, పొడి చెత్త సేకరణ, పచ్చదనం పెంపు, పన్ను వసూళ్లు, స్వయం ఉపాధి పథకాల అమలు, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం కొనసాగుతున్న కార్యక్రమాలు, గ్రాంట్స్ రూపంలో సమకూరుతున్న ఆదాయం, ఇతర మార్గాల ద్వారా స్థానిక సంస్థలకు అందుతున్న రాబడి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యమని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గ్రామీణ ప్రాంతాల ప్రజలను కూడా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వాములు చేస్తూ, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు స్థానిక సంస్థలు చిత్తశు ద్ధితో కృషి చేయాలని హితవు పలికారు. ఆదాయ వనరులు అభివృద్ధి చేసుకుని, పల్లె, పట్టణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం శాస్త్రీయ దృక్పథంతో పని



చేయాలని మార్గనిర్దేశం చేశారు. చైతన్యవంతమైన సమాజ నిర్మాణం జరిగి, అన్ని వర్గాల వారు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నదే ఆర్థిక సంఘం ధ్యేయమని చైర్మన్ స్పష్టం చేశారు. ఆర్థిక అసమానతలు, సామాజిక వ్యత్యాసాలు సమసిపోయి, మానవ సంపద, వారి శక్తియుక్తులు సమాజానికి ఉపయోగపడేలా కృషి జరగాలన్నారు. ఈ దిశగా ప్రజలకు, ప్రభుత్వానికి కమిషన్ వారధిగా నిలుస్తూ సామాజిక అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఫైనాన్స్ కమిషన్ సూచనలు చేస్తుందని తెలిపారు.

అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డులలో ప్రతి నివాస గృహానికి రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా, పారిశుధ్య నిర్వహణ పక్కాగా కొనసాగేలా స్థానిక సంస్థలు నిశిత పర్యవేక్షణ చేయాలన్నారు. ఇటీవలే కొత్తగా ఎన్నికైన గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, మేయర్లు, చైర్ పర్సన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు ప్రజలకు మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడం, స్థానిక సంస్థల బలోపేతంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. నిధుల కోసం పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైనే ఆధారపడకుండా స్థానికంగా ఆదాయం సమకూర్చే అన్ని వనరులను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. పన్ను వసూళ్లు, ప్రకటనలపై వచ్చే రాబడి, వృత్తి పన్ను, వ్యాపార వాణిజ్య సముదాయాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించి నిర్ణీత రుసుము వసూలు చేస్తూ స్థానిక సంస్థలు ఆర్థిక పరిపుష్టి సాధించేలా కృషి చేయాలని అన్నారు. స్థానిక సంస్థలలో ఆదాయం వనరులు పెంపొందించుకునేందుకు గల అవకాశాలపై ప్రజాప్రతినిధులు, అధికారుల నుండి సలహాలు స్వీకరించారు. వీటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని రాజయ్య వెల్లడించారు.

**గ్రామాల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి :**

జిల్లాలోని గ్రామాలను, మున్సిపాలిటీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. గ్రామ స్థాయి నుంచి అభివృద్ధి జరిగినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం సిద్ధించినట్లని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ స్వరాజ్యం రావడమే అసలైన లక్ష్యమని, ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడానికి ప్రతి గ్రామం, మున్సిపాలిటీని ఒక మోడల్‌గా తీర్చిదిద్దాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా యంత్రాంగం మరియు ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయడం ద్వారా గ్రామాలు బలోపేతం అవుతాయని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా స్థానికంగా ఆదాయం పెరిగేలా పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనులకు నిధులు అవసరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా పన్నులు కట్టేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేసి గ్రామాలను ప్రగతి పథంలో నడిపించాలని కోరారు. జిల్లా అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజల సమస్యల పరిష్కారమే పరమావధిగా యంత్రాంగం పనిచేస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, నగర మేయర్లు, ఛైర్పర్సన్ లు, ఎక్స్ ఎం.పి.టి.సి.లు, ఎక్స్ జడ్.పి.టి.సి లు సర్పంచులు, మునిసిపల్ కమీషనర్ లు, డిపిఓ లు, ఎంపిడిఓ లు, ఎన్జిఓస్, సూర్యాపేట అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, నల్గొండ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,సూర్యాపేట జెడ్పీ సీ.ఈ.ఓ డి. శిరీష, నల్గొండ జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డీపీఓ యాదగిరి, డిఎంహెచ్ఓ వెంకటరమణ డీఎల్పీఓలు, ఎంపీఓలు, ఎంఈఓ లు గ్రామపంచాయతి కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా ముఠాపై ఉక్కుపాదం

**ఐదుగురు గంజాయి నిందితుల అరెస్టు వివరాలు వెల్లడించిన నల్లగొండ డిఎస్పి శివరామరెడ్డి**

**కనగల్ మే 15, మన సాక్షి:**



గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముఠాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నల్లగొండ డిఎస్పి కె. శివరామరెడ్డి కేసు వివరాలను వెల్లడించారు. నమ్మదగిన సమాచారంతో కనగల్ పోలీసులు గురువారం సాయంత్రం దర్వేశిపురం స్టేజి వద్ద జి ఎల్ గార్డెన్ సమీపంలో గంజాయి పంచుకుంటున్న వారిని పట్టుకున్నారు. పట్టుబడిన వారిలో కనగల్ మండలంలోని జి. యడవల్లి గ్రామానికి చెందిన బొడ్డు చందు, కానుగు సాయిరాం, జిల్లా చందు, బొమ్మరగోని అంజి అలియాస్ నిరంజన్, పానుగోడు గ్రామానికి చెందిన చాడ క్రాంతి కుమార్ ఉన్నారు. ఐదుగురు ముఠాగా ఏర్పడి కొంతకాలంగా హైదరాబాదు నుంచి గంజాయి తెచ్చి వినియోగిస్తున్నట్లు తెలిపారు. మోటార్ సైకిల్ తో ఉండి గంజాయి పంచుకుంటుండగా కనగల్ ఎస్సై తన సిబ్బందితో గంజాయి ముఠా సభ్యులను పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి రూ. 1 లక్ష విలువచేసే 2.2 కిలోల గంజాయి, మూడు సెల్ ఫోన్లు, రెండు కత్తులు, ఒక మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. పట్టుబడిన వారిని విచారించగా హైదరాబాదులోని దూలిపేటకు చెందిన మన్నీ అనే మహిళ నుండి కొనుగోలు చేసి వాడుతున్నట్లు తెలిపారు. మిషన్ పరివర్తన లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆదేశానుసారము 'గాంజా కంట్రోల్ రూమ్' ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎక్కడైనా గంజాయి సమాచారం ఉంటే 87126 70266 ఫోన్ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. చండూరు సిఐ టి. రాము పర్యవేక్షణలో గంజాయి కేసును చేదించిన కనగల్ ఎస్ఐ కె. రాజీవ్ రెడ్డి, సిబ్బంది రమేష్, సురేష్, విజయ శేఖర్, రవీందర్ రెడ్డి, వెంకన్న, వీరయ్య, వెంకట్ రెడ్డి, గోపి లను నల్లగొండ డిఎస్పి అభినందించారు. రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# మై హోంకు ఎక్స్ లెన్స్ అవార్డు

**మేళ్లచెరువు,మే15,మనసాక్షి**




:కనిష్ట విద్యుత్ వినియోగం, అతి తక్కువ కార్బన్ ఉద్గారాల కేటగిరీలో మేళ్లచెరువు కు చెందిన మహా సిమెంట్ గోల్డ్ మెడల్ సాధించింది.ఈ మేరకు యూనిట్ హెడ్ నందనమూడి శ్రీనివాసరావు వివరాలు వెల్లడించారు .తక్కువ విద్యుత్ వినియోగం తో పాటు,కార్బన్ ఉద్గారాలను కూడా తగ్గించినందుకు న్యూఢిల్లీ లోని ప్రతిష్టాత్మక సంస్థ గీన్ టెక్ ఫౌండేషన్ యూనిట్-4 కు గోల్డ్ మెడల్ అందజేసినట్లు చెప్పారు.తమ సంస్థ ప్రతినిధులు సుధాకర్ బాబు,ప్రకాశ్ లు ఈ అవార్డు అందుకున్నారని అన్నారు.ఇందుకోసం కృషి చేసిన టీమ్ సభ్యులను ఆయన అభినందించారు.సమిష్టి కృషి,నిబద్ధతతో పని చేయడం వలనే ఈ అవార్డు దక్కిందని ఆయన అన్నారు.

# ఎస్సైని సత్కరించిన కాంగ్రెస్ నాయకులు

**గరిడేపల్లి మే 16 మనసాక్షి**



గరిడేపల్లిపోలీస్స్టేషన్‌లోనూతనంగా బాధ్యతలుస్వీకరించిన ఎస్సై శ్రీకాంత్ గౌడ్ ని కీతవారిగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే చాందిమియా , కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కీత సోమయ్య , కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యదర్శి నర్సింగు వెంకటేశ్వర్లు , ఉప సర్పంచ్ చిత్తలూరి వీరస్వామి , వార్డు సభ్యులు షేక్ మీరా బండారు సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తో గరిడేపల్లి మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ, సమాజ వ్యతిరేక శక్తులను అరికట్టడం, యువతను చెడు మార్గాలకు దూరంగా ఉంచడం, ప్రజలకు భద్రతాభావం కల్పించడం వంటి అంశాలపై చర్చించారు.

ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందించాలని, పోలీస్-ప్రజల మధ్య సమన్వయం మరింత బలపడాలని నాయకులు ఆకాంక్షించారు.

# బావిలో ఈతకు వెళ్లి విద్యార్థి మృతి

**మంగాపురంలో విషాద ఛాయలు**

**గరిడేపల్లి మే 16 మనసాక్షి**



సరదాగా స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లిన ఓ విద్యార్థి ప్రమాదవశాత్తు బావిలో మునిగి మృతి చెందిన ఘటన గరిడేపల్లి మండల పరిధిలోని మంగాపురం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గుండు అంజయ్య, వీరలక్ష్మి దంపతుల పెద్ద కుమారుడు గుండు సాయి (14) నేరేడుచర్ల లోని గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి విద్యను అభ్యసిస్తున్నాడు. వేసవి సెలవులు కావడంతో ఉదయం 10 గంటల సమయంలోముంజకాయలకు అని ఎల్లి తన స్నేహితులతో కలిసి గ్రామ శివారులోని భానువోతు చంద్రయ్య వ్యవసాయ బావిలో ఈత కొట్టేందుకు వెళ్లాడు.స్నేహితులంతా ఈత కొడుతుండగా, సాయి ఈత రాక ప్రమాదవశాత్తు బావిలో లోతు ఉన్న ప్రాంతానికి వెళ్లి నీటిలో మునిగిపోయాడు. గమనించిన స్నేహితులు కేకలు వేయడంతో చుట్టుపక్కల పొలాల్లో ఉన్న రైతులు అక్కడికి చేరుకొని నీటిలో మునిగిన సాయిని బయటకు తీశారు. అయితే అప్పటికే సాయి మృతి చెందినట్లు గుర్తించారు.చేతికి వచ్చిన కొడుకు విగతజీవిగా పడి ఉండటంతో తల్లిదండ్రులు అంజయ్య, వీరలక్ష్మిలు గుండెలవిసేలా విలపిస్తున్న తీరు అక్కడి వారిని కంటతడి పెట్టించింది. మొదటి కుమారుడి మరణంతో ఆ కుటుంబంలో తీరని శోకం మిగిలింది. ఈ ఘటనతో మంగాపురం గ్రామంలో ఒకేసారి విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు షా హకరిస్తున్నారు

# పోలీస్ చెక్‌పోస్టుల ఏర్పాటు



**కరీంనగర్ మే 15, మనసాక్షి :**

రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకొని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, అక్రమ రవాణా నివారణే ధ్యేయంగా సరిహద్దు ప్రాంతాలలో ప్రత్యేక పోలీస్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ చెక్‌పోస్టుల వద్ద నిరంతర నిఘా ఉంచడంతో పాటు విధుల్లో ఉండే సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు, భద్రతా పరికరాలను సమకూర్చుతున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే కరీంనగర్ పరిధిలోని మగ్దుంపూర్ చెక్‌పోస్టును సీపీ గురువారం అర్ధరాత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడ లైట్ రిఫ్లెక్టర్ జాకెట్లు, సరిపడా లైటింగ్ వసతి మినహా మిగిలిన రక్షణ పరికరాల కొరత ఉన్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో అధికారులు తక్షణమే స్పందిస్తూ తనిఖీలలో ఎలాంటి అలసత్వానికి తావులేకుండా శనివారం నుండి ప్రతి చెక్‌పోస్టు వద్ద అన్ని రకాల వసతులను విధిగా అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను సీపీ ఆదేశించారు. ఇకపై ప్రతి చెక్‌పోస్టు వద్ద రాత్రి వేళల్లో తనిఖీల కోసం 3 టార్చ్ లైట్లు, వాహనాలను నిలిపివేసేందుకు మరియు సిబ్బంది రక్షణ కొరకు 3 ఎల్ఈడీ బాటన్లు, అత్యవసర అలర్ట్‌ల కోసం సిబ్బంది వద్ద విజిల్స్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. వీటితో పాటు చెక్‌పోస్టుల గుండా వెళ్లే ప్రతి వాహనం మరియు వ్యక్తుల కదలికలను నిరంతరం రికార్డ్ చేసేందుకు వీలుగా 2 సీసీటీవీ కెమెరాలను తక్షణమే ఏర్పాటు చేసి పక్కా నిఘా ఉంచాలని ఆదేశించారు. రాత్రి వేళల్లో సిబ్బంది సుదూర ప్రాంతాల వాహనదారులకు స్పష్టంగా కనిపించేలా తగినన్ని లైట్ రిఫ్లెక్టర్ జాకెట్లను ధరించాలని, అత్యవసర సమాచార మార్పిడి కోసం ప్రత్యేక కమ్యూనికేషన్ బేస్ సెట్లను ఇన్‌స్టాల్ చేయాలని సూచించారు. అలాగే చెక్‌పోస్టుల మీదుగా రాకపోకలు సాగించే అనుమానాస్పద వాహనాల వివరాలను నమోదు చేసేందుకు ప్రత్యేకంగా రిజిస్టర్లను నిర్వహించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.

పండుగ వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, చట్టవిరుద్ధమైన రవాణాకు అడ్డుకట్ట వేసేందుకే ఈ తనిఖీలను ముమ్మరం చేసినట్లు సీపీ తెలిపారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ప్రజలు మరియు వాహనదారులు చెక్‌పోస్టుల వద్ద విధుల్లో ఉండే పోలీస్ సిబ్బందికి పూర్తి స్థాయిలో సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

## మద్యం మత్తులో తండ్రిని చంపిన తనయుడు

**కరీంనగర్ మే 15, మనసాక్షి :**



మద్యం మత్తులో కన్నతండ్రినే అతి కిరాతకంగా కొడుకు హత్య చేసిన సంఘటన కరీంనగర్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే నగరంలోని కాశ్మీర్ గడ్డకు చెందిన ఆరెల్లి నర్సయ్య (55) శుక్రవారం మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. ఇంట్లో ఉన్న తన భార్యతో గొడవ దిగాడు.. చిన్నగా మొదలైన గొడవ కాస్త దాడికి దారితీసింది. ఇంట్లో మద్యం మత్తులో ఉన్న కుమారుడు మల్లేష్ (21) కల్లేదుటే తన తల్లిని కొడుతుంటే చూసి జీర్ణించుకోలేక క్షనికవేశంలో ఇంట్లో ఉన్న గొడ్డలితో విచక్షణారహితంగా తండ్రిపై దాడి చేశాడు. దింతో తీవ్ర గాయాలైన నర్సయ్య రక్తపు మడుగులో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. చిన్న కుమారుడు ఆరెల్లి రమేష్ వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న టు టౌన్ పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి, వివరాలు సేకరించి, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నర్సయ్య స్వగ్రామం ఎండపెల్లి మండలం అంబారిపేట గ్రామం కాగా జీవనోపాదికోసం కరీంనగర్ లోని కాశ్మీర్ గడ్డలో అద్దె ఇంట్లో భార్య, ఇద్దరు కుమారులతో నివాసం ఉంటున్నాడు. నర్సయ్య నూతనంగా నిర్మిస్తున్న ఓ అపార్ట్మెంట్ లో వాచ్మాన్ గా పని చేస్తు జీవనం కొనసాగించేవాడు. కుమారుడు మల్లేష్ ఓ మెడికల్ ఏజెన్సీలో పనిచేస్తుంటాడని స్థానికులు తెలిపారు. తండ్రిని హత్య చేసిన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ హత్యకు సంబందించిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

## కళ్లకు గంతలతో బీఆర్ఎస్ మహిళల నిరసన

**వెల్దండ మే 15 మన సాక్షి:**



కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడైన బండి భగీరథను తక్షణమే అరెస్ట్ చేయాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు, వెల్దండ మండల మాజీ జెడ్పిటిసి డాక్టర్ ద్యాప విజితా రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాదులోని ట్యాంక్ బండ్ నందు గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మహిళ నాయకులతో కలిసి కళ్లకు గంతలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒక ఆడబిడ్డపై అఘాయిత్యం జరిగిందని కేసు నమోదై వారం రోజులు నడుస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మహిళలు, వివిధ ప్రజాసంఘాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను పరిశీలించిన ఎంపీడీవో

**వెల్దండ మే 15 మన సాక్షి:**



వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామాన్ని శుక్రవారం ఎంపీడీవో ఈసం కృష్ణయ్య సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల కొరకు ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న ఎల్1, ఎల్2 లిస్టులో ఉన్న లబ్ధిదారుల ఇండ్లను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ సురేందర్ రెడ్డి,ఇరిగేషన్ ఏఈ మాల్య, ఎంపీఓ లక్ష్మణ్, ఏపీవో ఈశ్వర్ జీ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు క్యాంపస్ ఇంటర్వ్యూ

ప్రత్యేక నియామక డ్రైవ్

**నారాయణపేట టౌన్,మే 15 మనసాక్షి :-**

నారాయణపేటలోని శ్రీ చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో పుస్కల్ అగ్రోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సహకారంతో ఈ నెల 16న శనివారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు కళాశాల ప్రాంగణంలో క్యాంపస్ ఇంటర్వ్యూ, ప్రత్యేక నియామక డ్రైవ్ నిర్వహించబడుతుందనీ కళాశాల ప్రిన్సిపాల్ డా.మెర్సీ వసంత తెలిపారు. ఈ నియామక కార్యక్రమం ద్వారా విద్యా ర్థులు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నా రన్నారు. ఇందులో మొత్తం 60 ఉద్యోగ ఖాళీలు అందు బాటులో ఉన్నాయనీ తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు సేల్స్ , మార్కె టింగ్ విభాగంలో పని చేయా ల్సి ఉంటుందని తెలిపారు. ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసిన వారు లేదా మార్కెటింగ్ రంగంలో అనుభవం ఉన్న వారు ఇంటర్వ్యూకు హాజరు కావడానికి అర్హులనీ తెలిపారు. ఉద్యోగ ప్రాంతా లు మక్తల్, ఐజ , జహీరాబాద్, ప్రగ్నాపూర్ ప్రాంతాల్లో ఉంటాయనీ అన్నారు.

ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.15,000వేతనంతో పాటు టి ఏ ,డి ఏ తో పాటు పనితీరు ఆధారిత ఆకర్ష ణీయమైన ఇన్సెంటివ్‌లు అందజేయబడతాయనీ వివరించారు.ఆసక్తి గల అభ్యర్థులు తమ అప్‌డేటెడ్ రెజ్యూమ్‌తో నేరుగా కళాశా లకు వచ్చి ఇంటర్వ్యూకు హాజరు కావాలని ప్లేస్‌మెంట్ సెల్ కోరింది.విద్యార్థులు, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా. మెర్సీ వసంత కోరారు

## మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీస్ జాగిలంతో తనిఖీలు.

**నారాయణపేట టౌన్, మే 15 మనసాక్షి :-**



జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈగల్ ఫోర్స్ టీంతో ప్రత్యేక శిక్షణ పొందిన నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

ఈ సందర్భంగా బస్టాండ్ లోని కొరియర్ కార్యాలయం, పాన్ షాపులు, బస్టాండ్ ప్రాంతాలు తదితర ప్రదేశాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.ప్రజలు ఎవరైనా గంజాయి, డ్రగ్స్, కొకైన్ వంటి మత్తు పదార్థాలను వినియోగిస్తున్నా, విక్రయిస్తే రవాణా చేస్తున్నా వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా డయల్-100కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

ఈ తనిఖీల్లో నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పరమేశ్, పీసీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన ధరలు పెంచడంపై బిఆర్ ఎస్ పార్టీ రాస్తారోకో

**వెల్దండ మే 15 మన సాక్షి:**



కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని ఈనెల 16న వెల్దండ మండల కేంద్రంలోని హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తామని బారాస మండల పార్టీ అధ్యక్షుడు పుట్ట రాంరెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు 2026 మే 16న ఉదయం 9 గంటలకు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని రాస్తారోకోను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రమోహన్ రెడ్డి, కానుగుల జోగయ్య, మాజీ ఎంపీటీసీ లింగం, పోలే అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కిడ్నీ, యూరలాజి పరీక్ష



**నారాయణపేట టౌన్,మే 15 మనసాక్షి :-**

లయన్స్ క్లబ్ అఫ్ నారాయణ పేట్ వారి ఆధ్వర్యంలో ఈనెల 17న ఆదివారం పట్టణంలోని ఎస్సార్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు ప్రఖ్యాత యురాలాజిస్ట్ డాక్టర్ విశ్వజిత్ రెడ్డి పర్యవేక్షణలో ఏసియన్ ఇన్సిట్యూట్ హైదరాబాద్ వైద్య బృందం చే ఉచిత నెఫ్రాలాజీ యూరలాజి కిడ్నీ వ్యాధుల పరీక్ష శిభీరాన్ని నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు సరిత హరి నారాయణ్ బట్టడ్ తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు కిడ్నీ యూరాలాజీ వ్యాధి గ్రస్తులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేస్తున్నట్లు ఈశి భీరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పాస్ట్ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్ కార్యదర్శి సాయినాథ్ డాక్టర్ సచిన్ మంగిల్గి కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి. మే 15.మన సాక్షి.**



కూకట్‌పల్లి నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు వేడెక్కుతున్న వేళ, శుక్రవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో కీలక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరిత రాజకీయాలకు పాల్పడుతోందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఎన్నో ఏళ్లుగా ఒకే ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల ఓట్లను సైతం తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాలపై ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొందని పేర్కొన్నారు. ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా పక్కనపెట్టి ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో ముందుకు వెళుతోందని, అలాంటి పరిస్థితులను ప్రజల్లో ఎండగట్టే బాధ్యత ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తపై ఉందని స్పష్టం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేస్తూ ప్రజలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడు మాజీ మె కేసీఆర్ నాయకత్వం వైపు ప్రజలు మళ్లీ ఆశతో చూస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత రెండున్నర సంవత్సరాల్లో రాష్ట్రానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని విమర్శించిన ఆయన, ఇకనైనా ప్రజా సమస్యల పరిష్కారం మరియు అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు.

ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాల్లో భాగస్వాములవుతూ, "మేమున్నాం" అనే ధైర్యాన్ని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందించాలని ఆయన కోరారు. త్వరలోనే కూకట్‌పల్లి నియోజకవర్గ స్థాయిలో బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు.

ఈ సమావేశంలో కూకట్‌పల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్లు నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, మందడి శ్రీనివాసరావు, సాభియా గౌసుద్దీన్, పగడాల బాబురావు, తూము శ్రావణ్ కుమార్, మహేశ్వరి శ్రీహరి తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వ కంగా కలిసిన నూతన ఆర్డీవో.



**నారాయణపేట టౌన్, మే 15 మనసాక్షి :-**

నారాయణపేట ఆర్డీఓ గా నూతనంగా నియమితులైన ఆర్డీవో ఎల్. రమేష్ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ను శుక్రవారం జిల్లాఎస్పీ ప్రధాన కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలిసి ఎస్పీ కి పూల మొక్కను అందజేశారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవోకు జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, జిల్లా అభివృద్ధి , ప్రజలకు మెరుగైన సేవలందించడంలో పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు.

## పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

**గోదావరిఖని మే 15 మన సాక్షి**



కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను అడ్డగోలుగా పెంచుతూ సామాన్య, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తోందని సిపిఐ నగర కార్యదర్శి కె కనకరాజ్ ఒక ప్రకటన లో ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని,పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచడం వల్ల సామాన్య ప్రజల తోపాటు హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, చిన్న, చిన్న వ్యాపారులపై పెను భారం పడుతుందని అన్నారు. పెట్రో ధరలు పెరగడం వలన నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని తెలిపారు.అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు తగ్గుతున్నా,అట్టి ప్రయోజనాన్ని ప్రజలకు అందించకుండా కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చడమే ధ్యేయంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పనిచేస్తున్నదని విమర్శించారు.ఇప్పటికే గ్యాస్ కోరతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలపై పెట్రోల్ డీజిల్ ధరల రూపంలో మరో భారాన్ని మోపారని ఆయన ధ్వజమెత్తారు.పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించి, పాత ధరలను పునరుద్ధరించిపేద ప్రజలపై భారం పడకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**కుల్కచర్ల, మే 15, మన సాక్షి:**



అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను మరియు కట్టెల లారీని సీజ్ చేశామని కుల్కచర్ల స్థానిక ఎస్సై రమేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళితే శుక్రవారం 15 తేదీన ఉదయం కుల్కచర్ల గ్రామ శివారు లో ట్రాక్టర్ నెంబర్ టిఎస్ 34 టిబి 1228 మరియు ట్రాలి నెంబర్ టీఎస్ 34 టీబీ 1229 బొమ్మిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన దండు వెంకటేష్ ట్రాక్టర్లు విచారించగా ఇలాంటి అనుమతి పత్రాలు చూయించడం లేదు. మరియు అదే విధంగా కలప లారీ నెంబర్ ఏపీ 16 వి 0955 ఇబ్రహీంపట్నం కి చెందిన సుమన్ లారీ పేపర్లు అడగగా ఎలాంటి కలప లారీకి సంబంధించిన పత్రాలు చూయించలేదు. ఇరువురిపై కేసు నమోదు చేసి ఇసుక ట్రాక్టర్లు మరియు కలప లారిని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలించిన కలపను తరలించిన కఠినమైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై రమేష్ కుమార్ హెచ్చరించారు.

# జనగణనలో ప్రతి కుటుంబం బాధ్యతాయుతంగా పాల్గొనాలి

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.

**నల్లగొండ,మే 15, మన సాక్షి**



భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జనగణన--2027 కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని తమ కుటుంబ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రజలకు పిలుపునిచ్చారు.

జనగణన దేశ అభివృద్ధి ప్రణాళికలకు కీలక ఆధారమని, భవిష్యత్ సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు వంటి అంశాల ప్రణాళిక రూపకల్పనలో జనగణన గణాంకాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన సమగ్ర సమాచారం జనగణన ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్వయంగా జనగణన స్వీయ గణన ప్రక్రియలో పాల్గొని కుటుంబ వివరాలను నమోదు చేసుకున్నారు. ప్రజలుకూడాఎన్యూమరేటర్లకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. ప్రభుత్వ అధికారులుగా గుర్తింపు కార్డులతో వచ్చే ఎన్యూమరేటర్లకు సరైన సమాచారాన్ని అందించి జనగణన విజయవంతానికి తోడ్పడాలని కోరారు.

ప్రజలు అందించే వ్యక్తిగత సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుందని, ఆ వివరాలను ఇతర ప్రయోజనాల కోసం వినియోగించడం జరగదని స్పష్టం చేశారు. ఎటువంటి సందేహాలు లేకుండా నిజమైన సమాచారాన్ని నమోదు చేయాలని కోరారు. తప్పుడు సమాచారం ఇవ్వడం వల్ల ప్రభుత్వ ప్రణాళికల అమలుపై ప్రభావం పడే అవకాశం ఉంటుందని తెలిపారు.అలాగే జనగణన పేరుతో మోసాలకు పాల్పడే సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఇంటి వద్దకు వచ్చే అధికారిక ఎన్యూమరేటర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆధార్ నంబర్, బ్యాంక్ ఖాతా వివరాలు, ఏటీఎం వివరాలు, ఓటీపీలు లేదా పాస్‌వర్డ్‌లు అడగరని తెలిపారు. అలాంటి వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని స్పష్టం చేశారు.

ప్రజలు తమ ఇంటికి సంబంధించిన వసతులు, కుటుంబ సభ్యుల సంఖ్య, విద్య, ఉపాధి, తాగునీటి సదుపాయం, గృహ పరిస్థితులు వంటి సాధారణ సమాచారాన్ని మాత్రమే వెల్లడించాలని సూచించారు.

జనగణన పేరుతో ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకులు పంపుతూ వ్యక్తిగత సమాచారం లేదా బ్యాంక్ వివరాలు అడిగే మోసగాళ్లను నమ్మవద్దనిహెచ్చరించారు.అనుమానాస్పద వ్యక్తులు లేదా మోసపూరిత కాల్స్ ఎదురైతే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు సమాచారం ఇవ్వాలని సూచించారు.జనగణన ప్రక్రియలో ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరమని, సరైన సమాచారం అందించడం ద్వారా సమగ్ర గణాంకాలు సిద్ధమై దేశ అభివృద్ధికి దోహదపడుతాయని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రతికుటుంబం బాధ్యతాయుతంగా సహకరించిజనగణన--2027ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం లో ఎన్యూమరేటర్లు ఏం.డి ఉస్మాన్, మారోజు మల్లిక్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

జిల్లా గ్రంథాలయం చైర్మన్ వంగవీటి రామారావు

**సూర్యాపేట మే 15 మనసాక్షి**



విద్యార్థిని,విద్యార్థులు నిత్యం పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని జిల్లా గ్రంథాలయం చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు.శుక్రవారం సూర్యాపేటలో జిల్లా గ్రంథాలయ సంస్థ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాల్లో నేడు విద్యార్థినీ విద్యార్థులకు గ్రంథాలయ పరిచయ కార్యక్రమం గ్రంథాలయం పై అవగాహన కార్యక్రమంలో వివరించారు. ఈ సందర్భంగా కార్యదర్శి బి బాలమ్మ గ్రంథాలయ వినియోగంపై అవగాహన కల్పించారు.పుస్తకాలు చదవడం వల్ల టెక్నాలజీని పెంచుకోవచ్చు అని ఎప్పటికప్పుడు అప్డేట్ గా ఉండవచ్చు అని ప్రపంచంలో జరుగుతున్న మార్పుల పట్ల అవగాహన ఉండటంవల్ల కాంపిటీటివ్ పరీక్షల్లో ఉద్యోగాలను సులభంగా నెగ్గవచ్చు అని విద్యార్థిని విద్యార్థులను మోటివేట్ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ గ్రంథ పాలకుడు వి శ్యాంసుందర్ రెడ్డి ,నిర్మల, సృజన, భవాని, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రాంబాబుకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇవ్వాలి

**సూర్యాపేట మే 15 మనసాక్షి**



సీనియర్ కాంగ్రెస్ నాయకులు శనగాని రాంబాబు గౌడ్ కు పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇవ్వాలని సూర్యాపేట జిల్లా బిల్డర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఎల్గూరి పాండు గౌడ్, మైనార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా వైస్ చైర్మన్ ఎస్ఎస్ సాజిద్, సూర్యాపేట ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడుగుంట్ల గోవర్ధన్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రం వాణిజ్య భవన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ సూర్యాపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు శనగాని రాంబాబు గౌడ్ ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని, ఆయనకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ పేదలకు సహాయం చేయడం, సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో మంచి గుర్తింపు సంపాదించుకున్నారని పేర్కొన్నారు.పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇస్తే పార్టీకి అన్ని వర్గాల ప్రజల మద్దతు లభిస్తుందని, సూర్యాపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సుమారు 28 వేల ఓట్లు ప్రభావితం చేసే స్థాయిలో ఆయనకు ప్రజాదరణ ఉందని తెలిపారు.పేదల పక్షాన నిలబడే నాయకుడిగా రాంబాబు గుర్తింపు పొందారని, ఎలాంటి ఆపద వచ్చినా ప్రజలకు అండగా ఉంటూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని చెప్పారు. పార్టీ బలోపేతానికి ఆయన సేవలు ఎంతో ఉపయోగపడతాయని, అందువల్ల ఆయనకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలని కోరారు.

# ఆర్యవైశ్య సంఘం పట్టణ కమిటీ ఎన్నికలకు ఏర్పాట్లు

**సూర్యాపేట మే 15 మనసాక్షి**



ఆర్యవైశ్య సంఘం సూర్యాపేట పట్టణ కమిటీ అధ్యక్ష ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్నికల నిర్వహణ ను చేపట్టే ఆర్యవైశ్య ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పోటి చేసే అభ్యర్థులు నియమావళిని ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. పట్టణ అధ్యక్షునిగా నామినేషన్ వేసే ఆర్య వైశ్య అభ్యర్థులు రూ.5 వేలు డిపాజిట్ చేసిన రసీదు తో పాటు నామినేషన్ పత్రంలో వున్న పూర్తి వివరములను తెలుపుతూ ఎన్నికల అధికారులకు సమర్పించాలని అన్నారు. ఈనెల 31 ఆదివారం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఉదయము 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.. ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించు కొనుటకు సహకారం అందించాలని తెలిపారు.ఓటు వేయడానికిఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు తీసుకుని రావొచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఓటర్ లిస్ట్ కాపీలను సిద్ధం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు కర్నాటి కిషన్, జిల్లా ఆర్య వైశ్య సంఘం క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బండారు రాజా, జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, పట్టణ అధ్యక్షులు మంచాల రంగయ్య, నాయకులు తోట శ్యామ్ ప్రసాద్, రాచర్ల కమలాకర్, బొమ్మిడి లక్ష్మీనారాయణ, తప్సి గాంధీ, గుండా శ్రీధర్, కొండా శ్రీనివాస రావు, విశ్రాంత ఉపాధ్యాయలు గుండా రమేష్, పి వి లక్ష్మినారాయణ, దేవరశెట్టి జనార్ధన్, వనమాల వెంకటేశ్వర్లు, జల్లిగప్పు యాదగిరి, నీలా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వాక్ ఫర్ వాటర్ పేరుతో పాదయాత్ర



బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

**రాజేంద్రనగర్ మే 15,మనసాక్షి :**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిదిలోని బండ్లగూడ జాగిర్ లో నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న కాలనీ వాసులకు మద్దతుగా 'వాక్ ఫర్ వాటర్ ' పేరుతో రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పాదయాత్ర చేపట్టారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఆర్థిక, వాణిజ్య ప్రాంతంగా ఉన్న ప్రజలు ఇప్పటికీ తాగునీటి కోసం ఇబ్బందులు పడటం బాధాకరమని అయన ఆవేదన వ్యక్తం చేశారు. వాక్ ఫర్ వాటర్ ఉద్యమం ద్వారా అంతరాయం లేకుండా నీటి సరఫరా, జనాభా అవసరాలకు అనుగుణంగా నీటిని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బండి సంజయ్ కుమారుడు బండి భగీరత్ ను అరెస్టు చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి కాపాడుతున్నారని ఆయన మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్లు, వెల్ఫేర్ సంఘాలు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**మిర్యాలగూడ, మే 15, మన సాక్షి :**



మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో దామరచర్ల మండలానికి చెందిన లబ్ధి దారులకుకల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా లబ్ధి దారుల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధి దారుల కుటుంబ సభ్యులకు, నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో అధికారులు, మండల నాయకులు, సర్పంచ్ లు, వార్డ్ మెంబెర్స్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు..

# ఐస్ తయారీ యూనిట్లపై ఆకస్మిక తనిఖీలు

**నల్లగొండ, మే 15, మనసాక్షి**



నల్లగొండ జిల్లాలో వేసవి కాలంలో ఐస్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, జిల్లా ఆహార భద్రత అధికారి ఎన్. శివ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని ఐస్ తయారీ యూనిట్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిట్లలో పరిశుభ్రత, శానిటరీ పరిస్థితులు, ఆహార భద్రత ప్రమాణాలు తదితర అంశాలను పరిశీలించారు.

తనిఖీల్లో పలు యూనిట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ చట్టం--2006 ప్రకారం అవసరమైన ఆహార లైసెన్స్ లేకుండానే కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఐస్‌ను నేరుగా ఆహార పదార్థంగాఉపయోగించకపోయినా, చేపలు, పండ్లు, మాంసం వంటి ఆహార పదార్థాలతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధం ఉండేందున ఆహార భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అధికారులుచెప్పారు.

అలాగే "బాహ్య వినియోగం కోసం మాత్రమే" అనే బోర్డులు ప్రదర్శించకపోవడం, ఆర్వో ప్లాంట్లలో యూవీ ట్రీట్‌మెంట్ వ్యవస్థ లేకపోవడం, ఆర్వో నీటి నిర్వహణ రిజిస్టర్లు, ఐస్ సరఫరా వివరాలు, ఉత్పత్తి రికార్డులునిర్వహించకపోవడం గుర్తించారు. నీటి నాణ్యత పరీక్ష నివేదికలు, మైక్రోబయోలాజికల్ టెస్ట్ రిపోర్టులు కూడా చూపించలేకపోయినట్లు తెలిపారు. ఎఫ్ఎస్ఎస్ఏఐ చట్టం--2006 ప్రకారం నిర్దిష్ట కాల వ్యవధిలో మైక్రోబయోలాజికల్ పరీక్షలు నిర్వహించడం తప్పనిసరి అని అధికారులు సూచించారు. ఐస్ బార్‌ల లోడింగ్ ప్రాంతాల్లో ఎలివేటెడ్ ప్లాట్‌ఫారమ్‌లు లేకపోవడం వల్ల కలుషితమయ్యే అవకాశం ఉందని అధికారులు సూచించారు. యూనిట్ నిర్వాహకులకు పరిశుభ్రత ప్రమాణాలు పాటించడం, నిబంధనల ప్రకారం లైసెన్సులు పొందడం, అవసరమైన రికార్డులు నిర్వహించడం పై ఆహార భద్రత అధికారి అవగాహన కల్పించారు. భవిష్యత్తులో నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రభుత్వం గద్దె దిగాలి

దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

**చింతపల్లి. మే 15 మనసాక్షి..**



రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కోనే దిక్కు లేక అయోమయంలో పడుతున్నారని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామావత్ రవీంద్ర కుమార్ ఆవేదన వ్యక్తపరిచారు.శుక్రవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ ఎదురుగా నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమంలో పాల్గొని రైతులను ఉద్దేశించి వారు మాట్లాడారు. ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమాలు అంటూ ప్రజలను మోసం చేస్తున్నారు తప్ప రైతన్నలకు చేసేది శూన్యం అన్నారు. రైతులు అప్పులు తెచ్చి పంట పండిస్తే కొనే నాథుడు బ్రోకర్ల బారిన పడకుండా మార్కెట్ యార్డ్ కు రైతులకు హామీ ఇచ్చిన ప్రభుత్వం కూడా వరి ధాన్యాన్ని కొనలేని పరిస్థితుల్లో దివాలా తీస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రైతులకు సకాలంలో గన్ని బ్యాగులు అందించే పరిస్థితిలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం లేదన్నారు. తరుగు పేరిట కొనుగోలుదారులు 2 కేజీలు కట్ చేస్తూ మిల్లర్లు3 కేజీలు కట్ చేస్తున్నారని రైతులు వాపోతున్నారని వారు ఆవేదన వ్యక్తపరిచారు . అధికారులు సైతం ప్రభుత్వానికి వంత పాడుతూ రైతులను మోసం చేస్తున్నారన్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా రోడ్డుపై ధర్నా నిర్వహించడం తోనైనా ప్రభుత్వం అర్థం చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, వివిధ మండలాల రైతులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు.

# గణపవరం శివారులో అనుమానస్పద స్థితిలో యువకుని మృతి దేహం.

**కోదాడ మే 15 మనసాక్షి**



కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిది గణపవరం గ్రామ శివారులో యువకుని మృతుదేహం పడి ఉన్నదని సమాచారం కోదాడ రూరల్ పోలీసులు సంఘటనా స్థలాన్ని చేరుకుని పరిశీలించారు.

మృతుడు గణపవరం గ్రామానికి చెందిన బల్గూరి గణేష్ గా గుర్తించడం జరిగింది.

యువకుని హత్య జరిగిన సంఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పి నరసింహ, డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మునగాల సిఐ రామకృష్ణా రెడ్డి తో కలిసి పరిశీలించారు. మృతుని యొక్క వివరాలను స్థానికులను, పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. హత్య గల కారణాలను ఛేదించి నేరానికి పాల్పడ్డ వారిని త్వరితగతిన పట్టుకోవాలని స్థానిక పోలీసులను ఆదేశించారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పి తెలిపారు . ఘటన స్థలంలో క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్ టీం, డాగ్ స్క్వాడ్ టీం సిబ్బంది ఘటనాస్థలంలో ఆధారాలను సేకరించారు. అన్ని కోణాల్లో కేసు దర్యాప్తు చేసి త్వరితగతిన కేసు ఛేదించి నేరస్థులను పట్టుకుంటాం అని ఎస్పి తెలిపారు.

ఎస్పి వెంట కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మునగాల సిఐ రామకృష్ణ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, క్లూస్ టీమ్ ఇన్స్పెక్టర్ నవీన్, ఎస్ఐ లు నవీన్, పరమేష్, గోపాల్, క్లూస్ టీమ్ సిబ్బంది ఉన్నారు.

# కామ్రేడ్ మారోజు వీరన్న 28వ వర్ధంతి సభలను జరుపుకుందాం

**శాలిగౌరారం మే 15 మనసాక్షి**



కామ్రేడ్ మారోజు వీరన్న తో పాటు కుల వర్గ నిర్మూలన పోరు బాటలో అమరులైన 150 మంది కామ్రేడ్స్ వర్ధంతి సభలను,అమరుల వారోత్సవ సభలుగా జరుపుకుందాం అనే నినాదం తో రూపొందించిన కరపత్రాన్ని తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారం మండలం ఇట్కులపాడు గ్రామంలోని పిడిఎస్ యి మాజీ రాష్ట్ర కార్యదర్శి నల్ల జగదీష్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా బహుజన కమ్యూనిస్టు పార్టీ. బిసిపి నల్లగొండ జిల్లా నాయకులు బొల్లి కొండ లింగయ్య యాదవ్ మాట్లాడుతూ ఇండియా విప్లవోద్యమ రథసారథి మలిదశ తెలంగాణ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ మారోజు ఒకవైపు కుల నిర్మూలన,కుల వర్గ నిర్మూలన కోసం వర్గ సంఘాలను ఏకతాటిపై తీసుకువచ్చిన నేత మారోజు వీరన్న అని అన్నారు. తండాలో మా రాజ్యం మాకు కావాలి అనే నినాదంతో మొదలై తెలంగాణలో మేమెంతమందిమో మాకంత వాటా నినాదంతో తెలంగాణ మహాసభను స్థాపించి కుల నిర్మూలన కోసం కుల అస్తిత్వ ఉద్యమాలను వర్గ నిర్మూలన కోసం వర్గ సంఘాలను నిర్మించి కుల నిర్మూలన చైతన్యాన్ని పెంపొందించి అణగారిన కులాల ఐక్య దండోరా మహాజన ఫ్రంట్ ఏర్పాటు చేసిశారని అన్నారు.

ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా ఉన్న అగ్రకుల దురహంకారి నారా చంద్రబాబు నాయుడు పాసిస్ట్ ప్రభుత్వం 1999 మే 16న వీరన్న ను హైదరాబాద్ నగరంలోని నేరేడుమెట్ల లో పట్టుకొని రాజకీయంగా ఎదిరించలేక ఎన్కౌంటర్ చేసి కరీంనగర్ జిల్లా నర్సింగాపూర్ లో మామిడి తోటలో మృతదేహాన్ని పడ వేసి ఎన్కౌం టర్ కట్టుకథ అల్లింది విమర్శించారు.

ఈ కార్యక్రమంలో బహుజన మహాసభ. (బి ఎం ఎస్ ) నల్లగొండ జిల్లా కన్వీనర్ చెట్టుపల్లి కాశి రామ్ మాదిగ, బహుజన కూలి రైతు సంఘం జిల్లా నాయకులు గుత్తా వెంకట్ రెడ్డి,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నల్గొండ జిల్లా కార్యదర్శి సాగర్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గజ్జి రవి, నాయకులు బూరుగు సత్తయ్య, అక్కినపల్లి శ్రీరాములు, మూసి ప్రాజెక్టు మాజీ చైర్మన్ సాధు నర్సయ్యతదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ ఆకస్మిక తనిఖీ.

**తుంగతుర్తి మనక సాక్షి మే 15.**



తుంగతుర్తి మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో ఉపాధి హామీ పనుల పర్యవేక్షణ లో చేపడుతున్న పనులను పరిశీలించి ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా డిఆర్పి మహిపాల్ మాట్లాడుతూ ఉపాధి హామీలో గ్రామాలలోని ప్రజలు ఉదయం 7 గంటల నుండి పనులు మొదలు పెట్టుకుని 10 గంటల వరకు పూర్తి చేసుకుని మీరు చేసే పని కొలతల ప్రకారంగా ఎవరికి వారి కొలతలు పెట్టుకొని పనులు చేసినప్పుడు మీకు బిల్లు పెరుగుతుంది ఆదాయం ఎక్కువగా వస్తుంది అని అవగాహన సదస్సు ద్వారా ఉపాధి హామీ కూలీలకు తెలియపరచడం జరిగిందన్నారు. మీరు ప్రతిరోజు కొలతల ప్రకారంగా పనులు చేసుకున్నట్లయితే మీకు ఎక్కువ బిల్లు వస్తుందని ఆయన తెలిపారు పనుల నిర్వహణపై కూలీలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కరుణ మేట్ కిరణ్ చారి పంచాయతీ సెక్రెటరీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నకిరేకల్ నుంచి అమ్మనబోల్ కు బస్సులు నడిపించాలి

**శాలిగౌరారం మే 15 మనసాక్షి**

నార్కట్‌పల్లి డిపోకు చెందిన బస్సులను నకిరేకల్ నుంచి వయా శాలిగౌరారం, గురజాల,మనిమద్దె మీదుగా అమ్మనబోల్ వరకు మధ్యాహ్నం 1:00 గంటలకు, సాయంత్రం 4:00 గంటలకు నడిపించాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, నూలగడ్డ కొత్తపల్లి మాజీ సర్పంచ్ సిరుపంగి రాములు కోరారు.నల్లగొండ ఆర్టీసీ డిపో మేనేజర్ కు ఇచ్చిన వినతి పత్రం సమర్పించానని

ఈ మార్గంలో పై రెండు సమయాల్లో బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రత్యామ్నాయ రవాణా సదుపాయం లేక ఆటోలకు అధిక ఛార్జీలు చెల్లించాల్సి వస్తోందని కావున ప్రయాణికుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని నకిరేకల్ - శాలిగౌరారం - గురజాల - అమ్మనబోల్ మార్గంలో పై రెండు సమయాల్లో బస్సు సౌకర్యం కల్పించి ప్రయాణికుల ఇబ్బందులను తీర్చాలని కోరారు.

# ప్రజాదర్బారులో ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి

తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

**రామసముద్రం మే 15 మనసాక్షి**



రాజంపేట ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.
శుక్రవారం నాడు ఒంటిమిట్ట మండలం/సాలాబాదు గ్రామ సచివాలయం నందు వివిధ శాఖల మండల స్థాయి అధికారులతో కలిసి ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని చమర్తి జగన్ మోహన్ రాజు నిర్వహించారు.
ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జగన్ మోహన్ రాజు తెలియజేశారు.
అదేవిధంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం,నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని చమర్తి పేర్కొన్నారు.
అంతకుముందు సచివాలయం నందు నిర్వహించిన ప్రజాదర్బార్ నందు ప్రజలనుంచి అర్జీలను స్వీకరించి,ప్రజలు తమ వ్యక్తిగత,గ్రామ అభివృద్ధి సంబంధిత సమస్యలను చమర్తి దృష్టికి తీసుకురాగా ప్రతి అర్జీని శ్రద్ధగా పరిశీలించారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తూ,సంబంధిత శాఖల అధికారులకు వెంటనే చర్యలు తీసుకుని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జగన్ మోహన్ రాజు ఆదేశాలు జారీ చేశారు.అంతకుముందు ప్రభుత్వ పథకాల పట్ల ఆకర్షితులై సాలాబాద్ గ్రామానికి చెందిన దాదాపు 25 కుటుంబాల వైకాపా పార్టీ సభ్యులు జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో పార్టీ కండువా వేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో, మండల ఎంపీడీవో,మండల డాక్టర్, ఒంటిమిట్ట జడ్పిటిసి వివిధ శాఖల మండల స్థాయి అధికారులు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇంటి నుండి వెళ్లి...శవమై తేలి

- చెరువులో సీత్య మృతదేహం లభ్యం

**రాజేంద్రనగర్ మే 15, మనసాక్షి :**

ఇంటి నుండి వెళ్లిన ఓ వ్యక్తి నల్ల చెరువు లో శవమై తేలిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు వివరాలు ప్రకారం....మదనపల్లి కొత్త తండాకు చెందిన కొర్ర సీత్య (84) పొలం పనులు ముగించుకొని ఈనెల 13 న ఇంటికి వచ్చి రాత్రి ఇంట్లో నిద్రించారు.గురువారం ఉదయం భార్య గుమ్మిలి లేచి చూడగా సీత్తయ్య కనిపించలేదు.అయితే ఎప్పటిలాగే పొలం పనికి వెళ్ళాడేమోనని భార్య భావించింది. సాయంత్రమైనా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు.శుక్రవారం ఉదయం మృతుడి బంధువు కోర్ర భాస్కర్ పొలం పనులకు వెళ్లే క్రమంలో నల్ల చెరువు వద్ద స్థానికులు పోలీసులు గుమ్మిగూడి ఉండడంతో అతను అక్కడికి వెళ్లి చూడగా సీతయ్య మృతదేహంగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. వెంటనే కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం ఇచ్చి మృతదేహాన్ని అందజేశారు. అయితే సీత్య మద్యం మత్తులో చేపల వేట కు వెళ్లి చెరువులో పడి మృతి చెంది ఉంటాడని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# శ్రీరామన్న కళ్యాణ కానుక పంపిణీ

**వేములపల్లి, మే 15,మన సాక్షి:**



మండలంలోని రావులపెంట గ్రామానికి చెందిన రేవల్లి నాగయ్య-సైదమ్మ దంపతుల కుమార్తె జ్యోతి వివాహానికి శ్రీ రామన్న కళ్యాణ కానుకను గ్రామ సర్పంచ్ సందరబోయిన చంద్రయ్య,మాజీ ఎంపిటిసి నంద్యాల శ్రీరామ్ రెడ్డిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లా గోవర్ధన్, వార్డు మెంబర్ పురాణపు సైదులు, బిఆర్ఎస్ నాయకులు బరిగల బిక్షం, ముక్క శీను, చీమల వెంకన్న, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.జి కళాశాలలో గ్రంథాలయ జ్ఞానోత్సవాలు

**మిర్యాలగూడ, మే 15, మన సాక్షి:**




తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక” కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాగార్జున ప్రభుత్వ కళాశాల గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో ‘గ్రంథాలయ జ్ఞానోత్సవాలు’ ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం, గ్రంథాలయాల ప్రాముఖ్యతను చాటిచెప్పడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ, “సమాజ ప్రగతికి, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి గ్రంథాలయాలు నాలెడ్జ్ హబ్‌లుగా ఉపయోగపడతాయన్నారు.ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇలాంటి జ్ఞానోత్సవాలు నిర్వహించడం అభినందనీయం” అని కొనియాడారు. అంతకు ముందు విద్యార్థుల కోసం అరుదైన పుస్తకాలు, పోటీ పరీక్షల మెటీరియల్స్, సాహిత్యం, సైన్స్ విభాగాలకు చెందిన వందలాది పుస్తకాలతో ప్రత్యేక పుస్తక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. అనంతరం మారుతున్న కాలానికి అనుగుణంగా ఈ-గ్రంథాలయాలు, ఆన్‌లైన్ జర్నల్స్, ఇంటర్నెట్ వనరులను ఎలా ఉపయోగించుకోవాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రంథాలయ జ్ఞానోత్సవాలాలో భాగంగా తెలుగుశాఖ అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్, ప్రభుత్వపాలనా శాస్త్ర విభాగ అధ్యక్షులు ఎన్. కోటయ్య, గణితశాస్త్ర అధ్యాపకులు డి. మధుకర్ తదితరులు గ్రంథాలయానికి విలువైన పుస్తకాలను బహుకరించారు. వారిని ప్రిన్సిపాల్ అభినందించారు.
కార్యక్రమమలో కళాశాల విద్యా వారోత్సవాల సమన్వయకర్త డా. పి. రవి కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా. అంతటి శ్రీనివాసులు, పరీక్షల నియంత్రణాధికారి డా. డి. మునిస్వామి, అకాడమిక్ కోఆర్డినేటర్ బత్తిని నాగరాజు, గ్రంథాలయ సిబ్బంది భరణి, శ్రీరాములు, రేణుక ఇతర అధ్యాపకులు కందుకూరి దుర్గాప్రసాద్, వెంకట్ రెడ్డి, భాగ్యలక్ష్మి, మల్లేశం, లిప్టినెంట్ సుధాకర్ బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో వాహనాలు తనిఖీ



**రామసముద్రం మే 15 మనసాక్షి**

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలో శుక్రవారం పలు వాహనాలను ఎస్సై తనిఖీ చేశారు, బెంగళూరు నుండి వచ్చే వాహనాలు వెళ్లే వాహనాలను నిలిపి వాహనాల పైన, లగేజీ బాక్స్ లను క్షుణ్ణంగా పరిశీలించి వాహనదారులు వద్ద లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ పత్రాలను పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహనాలను జరిమాన విధించారు. ఎస్సై వాహన దారులతో సమావేశం నిర్వహించి ప్రతి ఒక్క వాహనదారులు సరైన పత్రాలను వాహనంలో ఉంచుకోవాలని ద్విచక్ర దారులు హెల్మెట్ ధరించి వాహనం నడపాలన్నారు. కారు నడిపే దారులు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. ముఖ్యంగా వాహనాలు నడిపే వారు మద్యం సేవించి నడపరాదని మద్యం సేవించి పట్టు బడితే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు.ఈ తనిఖీ లో ఎస్సై హృషి కేశవ రెడ్డి పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు..!

**మిర్యాలగూడ, మే 15, మన సాక్షి:**




విద్యార్థుల వ్యక్తిత్వవికాసానికి, మేధస్సును బలోపేతం చేయడానికి,వారి ప్రగతికి గ్రంథాలయాలు తోడ్పడుతాయని, గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని కె.ఎన్.ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మల్గిరెడ్డి భీమార్జున రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కె. ఎన్. ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాల 5 వ రోజు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల గ్రంథాలయం ఆధ్వర్యంలో “మన కళాశాల – జ్ఞాన మహోత్సవం” అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పుస్తక ప్రదర్శన, పుస్తక సమీక్ష, ఉత్తమ పాఠకులకు బహుమతుల ప్రదానం నిర్వహించారు. కళాశాల గ్రంథాలయం కోసం పుస్తకాలను,కుర్చీలను బహుకరించిన దాతలు బండా రాఘవరెడ్డి, మాజీ కౌన్సిలర్ మాజిద్ లకు సన్మానం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవడం ద్వారానే ఉత్తమమైన జీవితాన్ని నిర్మించుకుంటారని, ఉత్తమ పాఠకులే, ఉత్తమ సమాజాన్ని నిర్మించగలరని, గ్రంథాలయాలే విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకాలని ఆయన తెలిపారు.
గౌరవ అతిథులు మాట్లాడుతూ పుస్తకాల, గ్రంథాలయాల గొప్పతనం నేటి విద్యార్థులు తెలుసుకొని గ్రంథాలయాలకు చేరువ కావాలని విద్యార్థులను కోరారు. నేటి ఆధునిక, టెక్నాలజీ యుగంలో పుస్తక పఠనం అత్యంత అవసరం అని వారు పేర్కొన్నారు. కళాశాల గ్రంథాలయ అధికారి నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ లకు బానిసలుగా మారకుండా పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని, కేవలం పుస్తకాలు మాత్రమే జ్ఞాన సంపదకు మార్గాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన , బోధనేతర సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలను ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ ఎంపిడిఓ

**రామసముద్రం మే 15 మనసాక్షి**




మండలంలోని మానేవారిపల్లె, అరికల, చౌక్కాండ్ల పల్లె, రాగిమాకుల పల్లె గ్రామ పంచాయతీలలో శుక్రవారం మండల డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కృష్ణవేణి ఆకస్మిక తనిఖీ చేసారు. హరిత రాయబారుల చే గ్రామాల్లో మురికి కాలువలను శుభ్రం చేసి జ్వరాలు ప్రభలకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరిగింది.డిప్యుటీ ఎంపిడిఓ కృష్ణవేణి హరిత రాయబారులతో మాట్లాడుతూ ప్రతి రోజు గ్రామాలకు వెళ్లి తడి చెత్త, పొడి చెత్తను సేకరించి షెడ్ కు తరలించాలన్నారు, తడి చెత్త ద్వారా వర్మీ కంపోస్ట్ ను తయారు చేయుటకు వానపాములను వదిలి వర్మీ కంపోస్ట్ ను తయారు చేసి రైతులకు విక్రయించి పంచాయతీలకు ఆదాయం పెంచుకోవాలని పంచాయతీ అధికారులకు తెలిపారు. తడి చెత్త,పొడి చెత్త ప్రతి ఇంటి నుండి సేకరించినప్పుడు నోట్ కామ్ ఫొటో లు తీసి పి డి వో తో కలిపి పై అధికారులకు పంపాలన్నారు ఎస్ డబ్ల్యూ పి సి షెడ్ లను తనిఖీ చేశారు.ప్రభుత్వం ద్వారా నిర్వహించే వివిధ రకాల సర్వేల ప్రగతిని సిబ్బందితో సమీక్షించారు పంచాయతీ అభివృద్ధి అధికారి ఎస్ మారప్పకు తెలియజేసారు.అలాగే గ్రామ పరిధిలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రమును తనిఖీ చేసి వర్మీ కంపోస్టు తొట్టెలను పరిశీలించి సంతృప్తిని చేసినారు. ఐవిఆర్ఎస్ ఫోన్ కాల్ పట్ల అప్రమత్తంగా ఉండి గ్రామపంచాయతీ పరిధిలో ఇంటింటా చెత్త సేకరణ జరుగుతుందా అనే ప్రశ్నకు ఒకటి నొక్కాలని దీనిపట్ల ప్రజలందరికీ అవగాహన కల్పించాలని సూచించినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నా డిప్యూటీ ఎంపిడిఓ కృష్ణవేణి పంచాయతీ కార్యదర్శి లు స్వర్ణ గ్రామ సిబ్బంది, హరిత రాయబారులు పాల్గొన్నారు.

# విబి జి రాంజీ చట్టం రద్దు చెయ్యాలి

**నడిగూడెం మే 15,మన సాక్షి :**



గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తిరిగి పునరుద్ధించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రత్నవరం గ్రామ కమిటీ సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి కన్నెబోయిన సైదయ్య
నడిగూడెం :గ్రామీణ ఉపాధి హామీ కూలీల బకాయిలు విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘ రత్నవరం గ్రామ కమిటీ కన్నెబోయిన సైదయ్యడిమాండ్ చేశారు. శుక్రవారం అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా మండల పరిధిలోని రత్నవరం గ్రామంలో ఉపాధి హామీ పనులను బంద్ చేశారు. అనంతరం పని ప్రదేశంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలు కన్నెబోయిన సైదయ్య మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా చేసిన అనేక పోరాటాల ఫలితంగా పార్లమెంట్ లో వామపక్షాలు మద్దతుతో యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ పేదలకు ప్రతి కుటుంబానికి వంద రోజుల పని గ్యారెంటీ చేస్తూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని 2005లో ఆమోదించదన్నారు. 2006 అక్టోబర్ 2 నుండి దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నారని చెప్పారు. దీని ద్వారా కోట్లాదిమంది వ్యవసాయ కార్మికులకు , చిన్న, మధ్య తరగతి రైతాంగానికి చేతినిండా పని కల్పించబడిందన్నారు.గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు పని కోసం పేదల వలసలు తగ్గాయన్నారు. గ్రామీణ వ్యవసాయ కార్మికులు వ్యవసాయ పనులలో కనీస వేతనాలను పెంచుకోవడం జరిగిందన్నారు . ఆడ,మగ తేడా లేకుండా సమాన వేతనాలు దేశంలో మొదటిసారి అమలు జరిగాయ అన్నారు. కోట్లాది రూపాయలను కేంద్ర ప్రభుత్వం వేతనాల రూపంలో పేదలకు ఇవ్వడం వలన ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందని చెప్పారు. పేదరికం, అప్పుల ఊబి నుండి కోట్లాది నిరుపేద కుటుంబాలు బయటపడ్డాయని గుర్తు చేశారు. 2008లో ప్రపంచంలో ఆర్థికమాంద్యం వచ్చినప్పుడు భారతదేశాన్ని గట్టెక్కించినది గ్రామీణ ఉపాధి హామీ చట్టం అని నొక్కి చెప్పారు. పట్టణ ప్రాంతాల పేదలకు ఉపాధి పని పెట్టాలని డిమాండ్ చేశారు. 100 రోజుల పని దినాలను 200 రోజులకు పెంచాలని కోరారు.రోజు కూలి రూ. 600 ఇవ్వాలని దేశవ్యాప్తంగా ఆందోళన, పోరాటాలు ఉదృతం అవుతున్న తరుణంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసిందన్నారు. దీని స్థానంలో విబిజి రామ్ జి చట్టాన్ని తెచ్చిందని,గతంలో 90% నిధులు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం 60 శాతం మాత్రమే ఇస్తాము 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని నిర్ణయం చేసిందన్నారు . పని దినాలను 125 రోజులకు పెంచినట్లే పెంచి వ్యవసాయ సీజన్ లో 60 రోజుల పనిని బంద్ చేస్తామని పేర్కొంది అన్నారు. కనీస వేతనం రోజు కూలి రూ 178 గా పేర్కొన్నదని,ఇది రాజ్యాంగబద్ధ పని హక్కును హరించడమే అని అన్నారు. పని కల్పించే బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం తప్పకో చూస్తున్నదని ఆరోపించారు.
రోజు కూలి రూ. 307 ఇవ్వాలి కానీ రూ 150 మించి పడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు . వీటిని కూడా అనేక గ్రామాలలో గత సంవత్సరం చేసిన పనికి ఇప్పటివరకు వేతనాలు ఇవ్వలేదన్నారు. ఇప్పుడు చేస్తున్న పనికి నాలుగు వారాలుగా వేతనాలు ఇవ్వలేదని చెప్పారు.వారం వారం కూలీల వేతనాలు ఇవ్వాలి అనే చట్టం డైరెక్షన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని విమర్శించారు.ఎండలు తీవ్రంగా పెరుగుతున్నాయి కానీ పని ప్రదేశంలో త్రాగడానికి నీరు, నీడకు టెంటు, ఓ ఆర్ ఎస్, మెడికల్ కిట్ వంటికనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.
బిజెపి ప్రభుత్వం పేదలపై కక్షగట్టి పనిని తీసివేయాలని చూస్తున్నదని అందులో భాగమే అని ప్రదేశంలో ఉదయం సాయంత్రం ఫోటోలు ఆన్ లైన్ లో అప్లోడ్ చేయడానికి నేషనల్ మొబైల్ మోనటరింగ్ సిస్టం తెచ్చిందని అన్నారు.అడవులు గుట్టలలో పని దగ్గర ఫోన్ సిగ్నల్స్ సరిగా లేక ఫోటోలు అప్లోడ్ కాకపోవడం ఫలితంగా పని చేసిన కూలీలు పనికిరాని వారుగా రికార్డులలో నమోదు అవుతున్నది. మరొకవైపు డ్రోన్ యంత్రం ద్వారా ఫోటోలు తీస్తున్న వాటిని లెక్కలోకి తీసుకోవడం లేదన్నారు. కొత్తగా ఐరిస్ ఫోటోలుతీస్తామంటున్నారని,మెట్ల వ్యవస్థను రద్దు చేశారని అన్నారు. పని దినాలు తక్కువ పేరుతో అసిస్టెంట్లను తీసి వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఆధార్ కార్డు , జాబ్ కార్డు , బ్యాంకు ఎకౌంటు నంబర్ల లింకు పేరుతో లక్షలాదిమంది జాబ్ కార్డు లను తొలగించాలని అన్నారు. నిధులలో భారీ కోత విధించారని అన్నారు. ఆన్లైన్ పేమెంట్ పేరుతో వేతనాలను పెండింగ్ లో పెడుతున్నారని,తక్షణమే ఈ విధానాలను రద్దు చేయాలని,అడిగినవారికి జాబ్ కార్డు ఇవ్వాలని కోరారు.కూలీల పొట్ట కొట్టే విబిజీ రాం జీ చట్టం రద్దు చేయాలని అన్నారు.పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని అన్నారు. పని దినాలను 150 రోజులకు పెంచుతాం , రోజు కూలి రూ 400 ఇస్తాం అన్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీ లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోలంపల్లి రాజు, బత్తుల సత్యనారాయణ, వెలుగూరీ పిచ్చమ్మ, సంధ్యా,కుక్కడప్ సైదమ్మ, మిర్యాల వెంకన్న , వీరలక్ష్మి ,కన్నెబోయిన అనసూర్యమ్మ, బందారు పద్మ, కామల్ల లింగయ్య, కాసాని రాజ లింగయ్య, ఎరగని వీరబాబు, గాలి రామస్వామి, కూరాకుల సైదులు, ఉపేందర్ వీరయ్య రాములు శీను గ్రామఉపాధి కూలీలుతదితరులు పాల్గొన్నారు.

# బండి భగీరధను వెంటనే అరెస్ట్ చేయాలి

**మేడిపల్లి,మే15మన సాక్షి**




బోడుప్పల్ సర్కిల్ 10వ, డివిజన్ భగత్ సింగ్ నగర్ కాలనీలో మహిళా సమాఖ్య కార్యదర్శి సిహెచ్ మాధవి ఆధ్వర్యంలో బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని శుక్రవారంనిరసన కార్యక్రమంనిర్వహించడం జరిగినది.ఈసమావేశాన్నిఉద్దేశించి సిహెచ్ మాధవి మాట్లాడుతూ... బండి సంజయ్ కుమారుడు అయినా బండి భగీరథపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని అరెస్ట్ చేయాలని మహిళా సమాఖ్య నాయకులు డిమాండ్ చేశారు.మహిళలు,చిన్నారుల భద్రత విషయంలో ప్రభుత్వం,పోలీస్ శాఖ ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా నిష్పాక్షికంగా విచారణ జరిపి, నిజాలు బయటపెట్టి బాధితులకు న్యాయం చేయాలని వారు కోరారు.ఈ సందర్భంగా మహిళా సమాఖ్య నాయకులు మాట్లాడుతూ, “చట్టం ముందు అందరూ సమానమే,ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై సమగ్ర దర్యాప్తు జరిపి, చట్ట ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలి. మహిళలు,చిన్నారుల భద్రత విషయంలో నిర్లక్ష్యం తగదు” అని పేర్కొన్నారు.అదేవిధంగా, బాధిత కుటుంబానికి పూర్తి భద్రత కల్పించి, సంఘటనపై పారదర్శక విచారణ జరపాలని మహిళా సమాఖ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో జిరాజమ్మ,పద్మ,నాగమణి,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును కొనసాగించాలి

**గరిడేపల్లి మే 16 మనసాక్షి**



బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో కొట్లాడి అహింసా పద్ధతిలో దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చినటువంటి మహాత్మా గాంధీ పేరును జాతీయ గ్రామీణ ఉపాధి పథకానికి పెట్టడం జరిగిందని,దానిని ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తొలగించి కొత్తగా జీ రామ్ జీ పెట్టడం సిగ్గుచేటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు అన్నారు. గరిడేపల్లి మండలం గానుగబండ గ్రామం లో వ్యవసాయ కార్మిక సమావేశం మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు తాళ్ల తిరపయ్య అధ్యక్షతన జరిగింది.అనంతరం పంచాయతీ కార్యదర్శి బాల సైదులకు వినతిపత్రం సమర్పించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
జాతీయ గ్రామీణ ఉపాధి పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడం దారుణం అని కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత,గత ప్రభుత్వాలు, ప్రభుత్వ పథకాలకు జాతీయ నాయకుల పేర్లు పెట్టి గౌరవించడం జరిగిందని,ఈ ప్రభుత్వం అట్టి పేర్లన్నీ తొలగించి, బిజెపి ప్రభుత్వం తన కిష్టమైన పేర్లను పెట్టి ఆనంద పడుతోందని, పథకాలకు పేర్లను తొలగించినంత మాత్రాన వారి స్థాయి పడిపోదని, ప్రజల మనసులలో వారు చిరస్థాయిగా నిలిచిపోతారని దానిని బిజెపి ప్రభుత్వం గ్రహించాలని ఆయన అన్నారు.

పార్లమెంటులో ఆనాడు వామపక్ష పార్టీలు ఎంపీలు కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వంపై కొట్లాడి ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావడం జరిగిందని దానికి తూట్లు పొడవాలనుకోవడం సహించరాని విషయమని ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలనే దురుద్దేశంతోటే కేంద్ర ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాల్పడుతుందని,ఉపాధి హామీ పథకం ఎత్తివేసినా, పేరు మార్చిన ప్రజలుఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు.

ఉపాధి హామీ కూలీలకు పేస్ క్యాపిటల్ విధానం పెట్టడం వలన సైట్ లేక చాలామంది ఫేస్ క్యాప్చర్ గాక గంటల తరబడి బేసిక్స్ చూడాలి వస్తున్నదని కావున దీనివలన ఉపాధి కూలీలు చాలా ఇబ్బంది పడుతున్నందున వెంటనే తొలగించి గతంలో మాదిరిగానే

మస్టర్ల ద్వారా హాజరు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, గ్రామ సర్పంచ్ కడియాల పద్మ, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తాళ్ల తిరుపయ్య,ఈద నాగరాజు,పంగ ఏదయ్య,మెండే వెంకటేశ్వర్లు, గుండెబోయిన లింగయ్య, కనకయ్య, చిక్కుల్ల సావిత్రి,పిచ్చయ్య,నాగమణి,పద్మ,ఉపేంద్ర, సైదమ్మ, ఎంకమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో శ్రీ సుదర్శన నరసింహ మహాయాగం..

**పటాన్చెరు, మే 15/(మనసాక్షి) :**



పటాన్చెరు నియోజకవర్గంలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీలో నీలం మధు - కవిత దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ లోని ఆయన నివాసంలో నిర్వహించిన శ్రీ సుదర్శన నరసింహ హవన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. లోక కల్యాణార్థం, ఆయురారోగ్య ఐశ్వర్య సిద్ధి కోసం చేపట్టిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం శుక్రవారం ఉదయం 10 గంటలకు వేద పండితుల మంత్రోచ్చారణలతో ఘనంగా ప్రారంభమైంది. శాస్త్రోక్తంగా సాగిన ఈ మహోత్సవంలో భాగంగా తొలుత ఏ కార్యమైనా విఘ్నాలు లేకుండా సాగాలని కోరుతూ విశ్వక్సేన ఆరాధనను నిర్వహించారు. అనంతరం పూజా ద్రవ్యాలను, ప్రాంగణాన్ని పవిత్రం చేస్తూ పుణ్యాహవాచనం జరిపారు. ఈ వేడుకలో ప్రధాన ఘట్టమైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి అభిషేకం నేత్రపర్వంగా సాగింది. పంచామృతాలు, పవిత్ర జలాలతో స్వామివారిని అభిషేకించిన వేద పండితులు, అనంతరం ప్రధాన కుంభారాధన నిర్వహించి దైవ శక్తిని కలశంలోకి ఆహ్వానించారు. కార్యక్రమ పరాకాష్టగా శ్రీ సుదర్శన నరసింహ మహా యాగాన్ని వైభవంగా తలపెట్టారు. హోమ గుండంలో హవిస్సులను సమర్పిస్తూ, లోకంలోని సకల పీడలు తొలగి శాంతి సౌఖ్యాలు వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు చేశారు. తమ వివాహ వార్షికోత్సవం రోజున ఆధ్యాత్మిక మార్గంలో ఈ యాగం నిర్వహించిన నీలం మధు - కవిత దంపతులను విచ్చేసిన అతిథులు, బంధుమిత్రులు అభినందించారు.

# ప్రతి ఇంటికి..రక్షిత మంచినీరు

**- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్చెరు, మే 15/(మనసాక్షి) :**



పటాన్చెరు నియోజకవర్గంలోని నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలోని ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.బీరంగూడ డివిజన్ పరిధిలోని కిష్టారెడ్డిపేటలో గల లేక్ వ్యూ కాలనీలో శుక్రవారం రక్షిత మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవికాలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అవసరమైన పక్షంలో నూతన బోర్లు, ట్యాంకర్లు సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణ, జలమండలి జిఎం శ్రీనివాస్ రెడ్డి, డిజిఎం శివ, ఇంజనీరింగ్ డిఈ వెంకటరమణ, కాలనీ అధ్యక్షుడు విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంపోడు ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**గుర్రంపోడు, మే 15,మన సాక్షి :**



గుర్రంపోడు మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ జి. రాగిణి ఒక ప్రకటనలో తెలిపారు.
కళాశాలలో సాంప్రదాయ గ్రూపులైన ఎంపీసీ, బైపీసీ, సీఈసీ లతో పాటు, ఈ ఏడాది నుండి కొత్తగా ఏసీఈ (అకౌంటెన్సీ, కామర్స్, ఎకనామిక్స్) కోర్సును కూడా ప్రవేశపెట్టినట్లు వెల్లడించారు. ఈ కోర్సు ద్వారా కామర్స్ రంగానికి సంబంధించిన ముఖ్య విషయాలపై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ లభిస్తుందని పేర్కొన్నారు. దీనితో పాటు వృత్తి విద్యా కోర్సులలో భాగంగా మీడియా అండ్ ఎంటర్టైన్మెంట్,హెల్త్ కేర్ సబ్జెక్టులు కూడా అందుబాటులో ఉన్నాయని వివరించారు.
పదో తరగతి పాసైన విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని వాడుకోవాలని కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా ఈ నెల 25వ తేదీ లోపు తెలంగాణ మోడల్ స్కూల్ అఫీషియల్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పదో తరగతి మార్కులు, ప్రభుత్వ రిజర్వేషన్ నిబంధనల ఆధారంగానే సీట్ల కేటాయింపు జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రవేశాలకు సంబంధించిన ఇతర పూర్తి వివరాల కోసం నాంపల్లి రోడ్డులో ఉన్న మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ను నేరుగా గానీ, లేదా 9397320844 ఫోన్ నంబర్ ద్వారా గానీ సంప్రదించవచ్చని ఆమె తెలిపారు.

# గరిడేపల్లి కేంద్రంలో బడిబాట ర్యాలీ

**గరిడేపల్లి మే 16 మనసాక్షి**



ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా విద్యా వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గరిడేపల్లి, ప్రాథమిక పాఠశాల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం గరిడేపల్లి పాఠశాలల నందు బడిబాట ర్యాలీ నిర్వహించరు .గ్రంథాలయ ఉత్సవం కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల చేత పుస్తక పఠనము, పుస్తకాల ప్రదర్శన నిర్వహించినది.బడిబాట కార్యక్రమం మరియు తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల (ఊపీ) సమావేశం, 14 రోజు నిర్వహించడం జరిగింది, కార్యక్రమంలో మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు జె సాయిల్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం పాఠశాల ప్రత్యేక అధికారి వై శైలజ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హైమావతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగ్రామస్తులు జహ్రా రాతికింది రామకృష్ణ,అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# ఇసుక లారీలు ధాన్యం రాశుల వైపు మళ్లింపు

**అర్వపల్లి మే 15 మన సాక్షి**



హైదరాబాద్ నుండి మూసి ప్రాజెక్టు ఇసుక క్వారీ లకు పరుగులు లారీలు, జిల్లా అధికారుల ఆదేశాలతో ధాన్యం రాశుల వైపు పరుగులు తీస్తున్న వైనం అర్వపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది.
యాసంగి సీజన్ లో రైతులు పండించిన పంటలను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేసేందుకు ఏర్పాటుచేసిన ఐకెపి కేంద్రాలకు లారీలు సరిపోను రాకపోవడంతో ధాన్యం రాశుల నిలువలు పేరుకుపోయాయి.
వాతావరణం మార్పుతో వర్షాలు వస్తాయన్న సాంకేతాలు రావడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. పరిస్థితిని గమనించిన జిల్లా అధికారులు ధాన్యం విలువలను కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు సరఫరా చేసేందుకు అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.
మండల కేంద్రంలోని ఇసుక రీచ్ లకు సంబంధించిన లారీలు ధాన్యం ఎగుమతి చేసేందుకు, ఉపయోగించుకోవాలని జిల్లా అధికారులు ఆలోచించుకొని శుక్రవారం ఆ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక తహసిల్దార్ భాషాభాగా శ్రీకాంత్, ఎస్సై ఈట సైదులు, ఎంపీడీవో, ఏపిఎం రాంబాబు, సంఘ బంధం అధికారులతో కలిసి రామన్నగూడెం జాజిరెడ్డిగూడెం కేంద్రాలకు పంపించినట్లు తెలిపారు. రెండు మూడు రోజులలో ధాన్యం విలువలను మిల్లులకు తరలించే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అధికారులు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని రైతులు ప్రజలు హర్షశీ వ్యక్తం చేస్తున్నారు.
ఆరుగాలం కష్టపడి పండించిన, ధాన్యాన్ని అమ్ముకునేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ స్పందించి ఇలాంటి కార్యక్రమాలు చేసినందుకు రైతులు ఆనందశీ వ్యక్తం చేస్తున్నారు. స్థానిక తహసిల్దార్ శ్రీకాంత్ ఎస్సై సైదులు దగ్గర ఉండి లారీలలో ధాన్యం ఎగుమతి చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బింగి శ్రీకాంత్, మామిడి సురేష్, అంకిరెడ్డి ఉమా అంజి ముదిరాజ్, పొగాకు పద్మ, జిపిఓ అజయ్ పాల్గొన్నారు

# చందుపట్ల శివరామ క్షేత్రంలో ఘనంగా నందికి అభిషేకం

**సూర్యాపేట మే 15 మనసాక్షి**



సూర్యాపేట జిల్లా మద్దిరాల మండల పరిధిలోని చందుపట్ల శ్రీ శివరామ క్షేత్రంలో శుక్రవారం మాస శివరాత్రి మరియు త్రయోదశి సందర్భంగా శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేకం తదుపరి అన్నాభిషేకం అనంతరం శ్రీ నందీశ్వర స్వామికి పంచామృత అభిషేకం ఆలయ అర్చకులు ముదుంబై రఘువరన్ ఆచార్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకుడు మాట్లాడుతూ సమస్త పితృ దోషాలు జాతక గ్రహ దోషాల నివారణ కోసం మహిమాన్విత కార్యం శ్రీ నందీశ్వర స్వామి వారికి త్రయోదశి రోజున అభిషేకం అనంతరం నందికి విశేష అలంకరణ చేయటం జరుగుతుంది అన్నారు.మాస శివరాత్రి త్రయోదశి రెండు ఒకే రోజు రావటంతో ఘనంగా శివుడికి అన్నభిషేకం అనంతరం ఒకవేయి ఎనిమిది రుద్రాక్షలతో విశేషంగా అలంకరించమన్నారు. ఒకే క్షేత్రంలో శివ కేశవులు కొలువుదీరి భక్తుల కోరిన కోర్కెలు తీర్చి కొంగు బంగారంగా స్వామి వార్లు ఇక్కడ అనుగ్రహిస్తారని తెలిపారు.ప్రతి సోమవారం శివుడికి అభిషేకం శనివారం రామచంద్ర స్వామికి మరియు శ్రీ కార్యసిద్ధి ఆంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు సింధూర అభిషేకాలు ఆకుపూజలు నిర్వహిస్తామని సమస్త భక్త జనం శ్రీ చందుపట్ల శివరామ క్షేత్రంను దర్శించి తరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాయిని గూడెంలో కూలీలకు మజ్జిగ పకెట్ల పంపిణీ



**గరిడేపల్లి మే 16 మన సాక్షి**

గరిడేపల్లి మండలం రాయనీ గూడెం గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు జిల్లా సర్పంచుల ఫారం అధ్యక్షులు గ్రామ సర్పంచు రామాంజిగౌడ్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు ఎండ ఏడిమి నుండి ఉపశమనం పొందుటకు మజ్జిగ ప్యాకెట్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా సర్పంచ్ గుండు రామాంజి గౌడ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం గ్రామీణ పేద లకు జీవనాధారంగా మారిందన్నారు, గ్రామంలో ఉన్న నిరుపేద కూలీలు వలసలు పోకుండా ఉపాధి హామీ కూలి వారికి ఎంతో తోడుగా ఉంటుందని వారు సూచించారు గ్రామంలోని అర్హులైన ఉపాధి కూలీలందరికీ ఉపాధి దక్కుతుందని ఈ వేసవికాలంలో ప్రతి కుటుంబానికి వందరోజుల కూలి ప్రభుత్వం కల్పిస్తుందని ఎండను దృష్టిలో ఉంచుకొని కూలీలందరూ ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు పని ముగించుకుని ఇంటికి వెళ్ళవలసిందిగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పిడమర్తి నాగరాజు వార్డ్ నెంబర్లు రాజు, శ్రీ శాంత్ ఫీల్డ్ అసిస్టెంట్ సీనియర్ మెట్లు గ్రామ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై శ్రీజ్యోతిభీమ్ భరత్ ఫైర్

**శంకర్పల్లి: మే 15: (మన సాక్షి):**



ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే లీటర్ పెట్రోల్, డీజిల్ ధరలపై కేంద్రం రూ.3 వరకు అదనపు భారం మోపడంపై రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతిబీమ్ భరత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికి ధరలను పెంచకుండా దాచిపెట్టి, తీరా ఎన్నికలు అయిపోగానే సామాన్యుడిపై భారం మోపారని విమర్శించారు. ఇప్పటికే నిత్యావసర సరుకులు, కరెంటు ఛార్జీలు, గ్యాస్ ధరలు పెరిగి ప్రజలు అల్లాడుతుంటే.. ఇంధన ధరల పెంపు నడ్డి విరిచేలా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ చర్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. ధరల పెరుగుదల వెనుక బీజేపీ ద్వంద్వ నీతి దాగి ఉందని ఆరోపించారు. ఈ పెంపు వల్ల రవాణా ఛార్జీలు పెరిగి, అన్ని రకాల వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతాయని ఆర్థికంగా తీవ్ర సంక్షోభం తప్పదని శ్రీజ్యోతి బీమ్ భరత్ దుయ్యబట్టారు.

# ప్రమాదవశాత్తు నీటిలో పడి యువతి మృతి

**పెన్ పహాడ్ మే 15 మన సాక్షి:**

పెన్ పహాడ్ మండల కేంద్రానికి చెందిన యువతి ప్రమాదవశాత్తు నీటి లో పడి మృతి చెందిన సంఘటన జరిగినది పెన్ పహాడ్ ఎస్సై కస్తాల గోపికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం పెన్ పహాడ్ గ్రామానికి చెందిన పెంతల నాగరాణి వయస్సు:46 సంలు అను ఆమె గత సం. నుండి అనారోగ్యం బాద పడుతూ మందులు వాడుతుండేది తేదీ:15.05.2026 రోజున ఉదయం 09.00 గంటల తన ఇంటిలో ఉన్న సంపు లో నీళ్ళను తోడుతుండగా ప్రమాధశాత్తు సంపు లో పడి నీట మునిగి చనిపోయినది కొంత సమయం తరువాత అదే ఇంటిలో ఉన్న మృతురాలి తండ్రి బొజ్జ కేశవ రెడ్డి మరియు మృతురాలి తమ్ముడు సైది రెడ్డి లకు మృతురాలు నిటి సంపులో శవం అయి లభించినది అని మృతురాలి కొడుకు అయిన పెంతల సందీప్ ధరఖాస్తు ఇవ్వగా SI కేసు నమోదు చేయనైనంది.

# సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు ఎర్రం శెట్టి కనకమ్మ మృతి.



**పెన్ పహాడ్ మే 15. మన సాక్షి:**

మండల పరిధిలోని భక్తాలపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు ఎర్రంశెట్టి కనకమ్మ (90) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు.
మృతురాలుకు ముగ్గురు కుమారులు మండల కాంగ్రెస్ నాయకులు ఎర్రం శెట్టి వెంకటేశ్వర్లు. ఎర్రంశెట్టి పిచ్చయ్య. ఎర్రం శెట్టి జితేందర్. లున్నారు. కనకమ్మ మృద్దేహం వద్ద సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ తూముల భుజంగరావు. మండ ల కాంగ్రెస్ అధ్యక్షుడు తూముల సురేష్ రావు. జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి లు పిన్నాని కోటేశ్వరరావు. బెల్లంకొండ శ్రీరాములు. పిఏ సిఎస్ చైర్మన్. నాతాల జానకిరామ్ రెడ్డి. లు అంత్యక్రియలో పాల్గొని మృతదేహం వద్ద సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఇంకా సంతాపం తెలిపిన వారిలో.... వివిధ గ్రామాల సర్పంచ్ లు జుట్టు కొండ యమున గణేష్. ముత్తినేని శ్రీనివాస్. వరికళ్ళు పద్మ శ్రీనివాస్. మాజీ జెడ్పిటిసి రామినేని పుష్పావతి. మాజీ ఎంపిటిసి సభ్యులు చింతం వెంకటేశ్వర్లు. గుర్రం అమృత రెడ్డి. యాట ఉపేందర్. ఉపాధ్యాయుడు చింతం వీరభద్రయ్య . గ్రామ ఉపసర్పంచ్ ఎర్రం శెట్టి సైదులు. తొగురు వెంకటేశ్వర్లు. ముత్తినేని మట్టయ్య పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**నారాయణపేట టౌన్, మే 15 మనసాక్షి :-**





రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలు పరిరక్షించడంతో పాటు అక్రమ గోవుల రవాణాను పూర్తిగా అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశించారు.
శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీసు, రెవెన్యూ అధికారులు, వెటర్నరీ డాక్టర్లతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా అమలు చేయాల్సిన భద్రతా చర్యలు, చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు, పశువుల రవాణాపై నిఘా తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బక్రీద్ పండుగను ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో సోదరభావంతో జరుపుకోవాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా అక్రమంగా గోవులను తరలించినా, నిబంధనలకు విరుద్ధంగా వాహనాలలో రవాణా చేసినా సంబంధిత వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
జిల్లా పరిధిలోని బోర్డర్ చెక్‌పోస్టుల్లో 24ఐ7 పోలీసు సిబ్బందితో పాటు వెటర్నరీ డాక్టర్లు కూడా అందుబాటులో ఉండి తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ముఖ్యంగా మక్తల్, మద్దూర్, కోస్గి సంతలు జరిగే ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. పశువుల రవాణా సమయంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం సరైన అనుమతి పత్రాలు మరియు "ఫిట్ ఫర్ ట్రాన్స్‌పోర్ట్" సర్టిఫికేట్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అక్రమ రవాణాలో పట్టుబడిన ఆవులు, లేగ దూడలను తాత్కాలిక గోశాలల్లో ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
మున్సిపల్ ప్రాంతాల్లో అనుమతి పొందిన వధశాలల్లో మాత్రమే కార్యకలాపాలు నిర్వహించాలని, వధ అనంతరం మిగిలే వ్యర్థాలను అదే రోజు తొలగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యర్థాలను ఎక్కడ వేయాలో ముందుగానే మున్సిపల్ అధికారులు గుర్తించి అక్కడే గోతి తీసి పూర్చి వేయాలని ఆదేశించారు.
అలాగే సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులు, వదంతులు వ్యాప్తి చేసిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. జిల్లాలో ఎక్కడైనా అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100కు సమాచారం అందించాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పెట్రోలింగ్ అధికారులను ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ లు నల్లపు లింగయ్య, మహేష్ ఆర్డీఓ రమేష్, సిఐ లు శివ శంకర్, సైదులు, రామ్ లాల్, భగవంత్ రెడ్డి, ఎస్ఐ లు రెవెన్యూ శాఖ అధికారులు, వెటర్నరీ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక ప్రదర్శన ప్రారంభం

**శివంపేట మే 15 మన సాక్షి**



మండల కేంద్రమైన శివంపేట శాఖ గ్రంథాలయంలో ప్రగతి ప్రణాళికలో భాగంగా 99వ రోజుల్లో భాగంగా విద్యా వారోత్సవాల సందర్భంగా జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిన్ రెడ్డి. పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో విషయాల ద్వారా తెలుసుకొని విజ్ఞానాన్ని మనము నేర్చుకోవాలని కూడా సూచించారు ముందుగా జిల్లా గ్రంథాలయం చైర్మన్ సుహాసిన్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించిన గ్రామ సర్పంచ్ ఆర్ వెంకటేశం. మండల ఎంఈఓ బుచ్చా నాయక్. శాఖ గ్రంథాలయం అధికారులు యాదగిరి అర్చన. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్. ఉప సర్పంచ్ మల్లేశం. పంచాయతీ సభ్యులు కొడకంచి గణేష్ గౌడ్ పి శ్రీనివాస్ గౌడ్. నాయకులు నరేష్ పాఠకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జనగీతిక పుస్తకావిష్కరణ

**కూకట్పల్లి ,మన సాక్షి, మే 15.**



లోకకవి డాక్టర్ అందెశ్రీ సాహిత్య సేవలను స్మరించుకుంటూ 67 మంది కవులు రచించిన కవితా సంకలనం 'జనగీతిక' పుస్తకాన్ని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. సాహిత్య, సాంస్కృతిక వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం కవులు, రచయితలు, కళాకారుల సమక్షంలో విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి ఏఓ డాక్టర్ పి విజయ్ కుమార్ 'జనగీతిక' సంకలన సంపాదకులు డాక్టర్ తిరునగరి శ్రీనివాస్, తొలి ప్రతి స్వీకర్త ప్రముఖ కవి రేడియం, సినీ గేయ రచయిత మౌనశ్రీ మాలిక్, సినీ దర్శకులు నామల రవీంద్ర సూరి, ప్రముఖ గాయకులు దేవత సుధాకర్, కవి--రచయిత మిద్దె సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ అందెశ్రీ సాహిత్యం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిందని పేర్కొన్నారు. అలాంటి మహోన్నత కవిని స్మరిస్తూ కవులు అక్షరాంజలిగా ఈ సంకలనాన్ని వెలువరించడం అభినందనీయమని కొనియాడారు. 'జనగీతిక'లోని కవితలు అందెశ్రీ ఆలోచనా ప్రపంచాన్ని, ప్రజాస్వామ్య భావజాలాన్ని ప్రతిబింబిస్తున్నాయని ఆయన అన్నారు.

# ఎన్నికలు అయ్యాక బీజేపీ అసలు రంగు బయట పడింది

**రామసముద్రం మే 15 మన సాక్షి**



అన్నమయ్య జిల్లా మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ పేర్కొన్నారు. పెట్రోల్ రూ.3.14, డీజిల్ రూ.3.11 రూపాయల పెంచి తన దాహన్నీ తీర్చుకుందని, ఇంతటితో ఆగేటట్లు లేరని ఇది బీజేపీ చేతగాని పాలనకు, దివాళా కోరుతనానికి నిదర్శనం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు,తప్పిదాలు సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారం మోపే విధంగా ఉన్నాయని విమర్శలు గుప్పించారు. ఇటీవల తెలంగాణ పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 10 పొదుపు సూత్రాలు సూచించడాన్ని తనకు తప్ప మిగిలిన వారికేనా అంటూ ఎద్దేవా చేశారు. భారతదేశ చరిత్రలోనే ఇంతవరకు ఏ ప్రధాని ఇలాంటి సూచనలు చేయలేదని ఆ అవసరం కూడా వారికి రాలేదని ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం పరిపాలన తీరు దేశ ఆర్థిక వ్యవస్థ పై పడిందని, దాని నుంచి బయటపడడానికి దిక్కుతోచని పరిస్థితిలో ప్రజలకు ఇలాంటి సలహాలు సూచనలు ఇస్తున్నారని ఇది భారత ప్రధానమంత్రికి బాధ్యతారాహిత్యం అని ఇది ఇలాగే కొనసాగితే రాబోవు రోజుల్లో భారత ఆర్థిక వ్యవస్థ కుదేలవుతుందని పేద మధ్యతరగతి వర్గాలు క్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలని సూచించిన వెంటనే రూ.3 రూపాయలు మేర పెంచడాన్ని తప్పు పట్టారు. పెట్రోలు, డీజిల్ వాహనాలకు బదులుగా విద్యుత్ వాహనాలు, విద్యుత్ వినియోగం పైన సూచనలు చేయడం కేవలం ఆదానికి దోచిపెట్టడానికే అని ఆరోపించారు. వంటనూనెలు పరిమితంగా వాడాలని చెప్పడం వారి చేతగాని పతనానికి నిదర్శనం అన్నారు. ప్రజలు ఏమీ తిని బ్రతకాలని నిలదీశారు. మరోవైపు ఏడాది పాటు బంగారు కొనుగోలు వద్దని చెప్పడం, విడ్డూరంగా ఉందని, ఆ రంగాలలో పనిచేసే వ్యాపారస్తులు కార్మికులు ఎలా జీవించాలని... పేద, మధ్య తరగతి ప్రజలు ఇండ్లలో పెళ్ళిళ్ళు, ఇతర శుభకార్యాలు ఎలా చేసుకోవాలని ప్రశ్నించారు. వారి ఇండ్లలో శుభాకార్యాలు జరగడం కూడా ఇష్టం లేని విధంగా దిగుమతి సుంకం పెంచి బంగారు, వెండి ధర పెరుగుదల కారణం అయ్యారని విమర్శించారు.
విదేశీ పర్యటనలు మానుకొని స్వదేశంలో మాత్రమే ప్రజలు తిరగాలని సూచించిన ప్రధానమంత్రి మీరు మరుసటి రోజే 5 దేశాల పర్యాటనలకు వెళ్ళడం ఆదర్శప్రాయం అన్నారు ఇంకా వర్క్ ఫ్రం హోమ్, జీవనశైలి మార్చుకోవాలని సూచించడం ప్రజలకేనా, మీకు లేదా అన్నారు. రసాయన ఎరువులు వాడకం వద్దు, సేంద్రీయ ఎరువులు వాడాలని చెప్పే మీరు ఆదిశగా చేసిన చర్యలు ఏమిటని ప్రశ్నించారు. సామన్య ప్రజలపై పెట్రోలు డీజిల్ భారం అధికంగా వుంటుందని, దానిని ప్రభావంతో నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వలన పలు ఇబ్బందులు తప్పవని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కేవలం కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టాడానికే తప్ప సామాన్య ప్రజలకు జరిగిన మేలు ఏమీ లేదని అన్నారు.
దేశ ప్రజలందరికీ అర్థమవుతుందని, ప్రజల గమనిస్తున్నారని రాబోవు రోజుల్లో మీకు సరైన సమాధానం చెబుతారని అన్నారు

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**చిన్న గూడూరు మే 15 (మన సాక్షి)**



చిన్నగూడూరు మండలంలోని మన్నెగూడెం గ్రామంలో ఉపాధి హామీ పనుల ప్రదేశంలో స్థానిక ఎస్సై కుశ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్మికులకు పలు ముఖ్య అంశాలపై చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై కుశ కుమార్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. అలాగే పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అదేవిధంగా గంజాయి, గుడుంబా వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కార్మికులకు సూచిస్తూ, చట్టాలను పాటిస్తూ సమాజ శాంతి భద్రతలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్రికెట్ క్యాంపు ప్రారంభం

**నారాయణపేట టౌన్, మే15 మనసాక్షి :-**




నారాయణపేట మినీ స్టేడియంలో క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా అదనపు ఎస్పీ రియాజ్ ఉల్ హక్ ఉమ్మడి జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్ , ఉపాధ్యక్షుడు సురేష్, జి.ఆర్.రెడ్డితో కలిసి ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణతో రాటుదేలి జిల్లా రాష్ట్ర,జాతీయ స్థాయిలో రాణించవచ్చునని అన్నారు. బాగా శిక్షణ పొంది రాణించాలని ఈ ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి రమణ, కోచ్ లు అజయ్, కృష్ణ, అమరేశ్, చిన్నారెడ్డి, ప్రవీణ్, రవికుమార్, శ్రీనివాసులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీల కూలీలకు బకాయిలు చెల్లించాలి

**శివంపేట మే 15 మన సాక్షి**



జాతీయ ఉపాధి హామీ కూలీలకు బకాయి వేతనాలు చెల్లించాలని ఎన్.పి.ఆర్.డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆడివయ్యా అన్నారు. శివంపేట మండలంలోని గూడూరు గ్రామంలో ఉపాధి హామీ కూలీల సమావేశంలో ఆయన మాట్లాడారు ఈనెల 18న ఎంపీడీవో కార్యాలయం ముందు ఉపాధి హామీ కూలీలతో ధర్నా నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ తోనే ధర్నా నిర్వహిస్తామని కూడా ఈ సందర్భంగా ఆయన చెప్పారు వి బి జి రామ్ జీవోను రద్దుచేసి కార్మికులకు పని ఉపదేశంలో మౌలిక సౌకర్యాలు కల్పించవలసిన అవసరం ఉన్నదని ఆయన రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు బకాయి వేతనాలు కూడా వెంటనే చెల్లించేటట్లు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు మెదక్ జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 18న శివంపేట ఐఎంపీడీవో కార్యాలయం ముందు ఉపాధి హామీ కూలీలతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించిన చెప్పారు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గూడూరు గ్రామంలో ఉపాధి హామీ కూలీల తో కూలీల సమావేశం నిర్వహించడం జరిగిందని సందర్భంగా ఆయన చెప్పారు ఈ సమావేశంలో ఉపాధి హామీ కూలీల మహిళలు సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తిరుమలరెడ్డిపల్లె మారేమ్మ ఆలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు

**రామసముద్రం మే 15 మనసాక్షి**



మండల కేంద్రంలోని తిరుమలరెడ్డి పల్లె గ్రామం లో వెలిసినగ్రామ దేవత మారేమ్మ ఆలయంలో ఆలయ పూజారి శీనప్ప అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం ఆలయశుద్ధి చేసి అమ్మవారికి పలురకాల పుష్పాలు, వేపాకుతోరణాలు కట్టి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు చేశారు, అధిక సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మారేమ్మ వారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాధాలు అందజేశారు.

# అనుమానాస్పద స్థితిలో కార్మికుడు మృతి

**రాజేంద్రనగర్ మే 15,మనసాక్షి :**



ఆర్‌జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్వాల్‌గూడలో తపోస్(32) అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. ఈనెల 13న పశ్చిమ బంగాల్ నుంచి పని కోసం నగరానికి వచ్చిన తపోస్, కల్పతరు ప్రెస్టీజ్ సిటీలో పని చేయడానికి వచ్చినట్లు తోటి కార్మికులు తెలిపారు. మృతికిగల కారణాలు తెలియరాలేదు. కొండపై నుంచి పడి మృతి చెందాడా? లేక ఎవరైనా హత్య చేశారా? అనే కోణాల్లో ఆర్‌జీఐఏ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో నూతన బోరు

**శివంపేట మే 15 మన సాక్షి**



శివంపేట మండలంలోని బిజిలి పురం గ్రామంలో నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిడి సునీత లక్ష్మారెడ్డి సహకారంతో గ్రామంలో నూతనంగా బోరుబావి తవ్వించడం జరిగిందని గ్రామ సర్పంచ్ కుక్కల పెంటమ్మ ముత్యాలు తెలిపారు గ్రామంలో నీటి సమస్య ఉన్నదని ఎమ్మెల్యే దృష్టి తీసుకో పోగా వెంటనే స్పందించి నూతనంగా బోర్ బావి తవ్వించడం జరిగిందని ప్రత్యేకంగా బోరుబావి తవ్వించడం పట్ల ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి గ్రామ సర్పంచ్ కుక్కల పెంటమ్మ ముత్యాలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు గ్రామ ప్రజలు కూడా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు నీటి సమస్య పరిష్కారం కోసం బోర్ మంజూరు చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోచయ్య. పంచాయతీ సభ్యులు కుక్కల ముత్యాలు నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు

# రైతులను రెచ్చగొట్టే రాజకీయాలు మానుకోవాలి

**ఆర్మూర్,మే:15,మన సాక్షి**



రాష్ట్రంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను అడ్డుకుంటూ, రైతులను తప్పుదారి పట్టించేలా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం ఆయన ఆలూర్ మండల కేంద్రంతో పాటు మిర్దపల్లి గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించి, కొనుగోలు ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. రైతుల పేరుతో కొందరు రాజకీయాలు చేస్తూ అనవసర అపోహలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నాయకులు కొనుగోలు కేంద్రాల వద్ద ఉద్రిక్తతలు సృష్టించి, రైతులను అయోమయానికి గురిచేస్తున్నారని విమర్శించారు. రైతుల సంక్షేమం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను వాడుకోవడం సరికాదని హితవు పలికారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదు" అని ఆయన స్పష్టం చేశారు. మిల్లుల వద్ద లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియలో జాప్యం జరగకుండా చూడాలని, తగినంత మంది హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని మిల్లర్లను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లలో 'కడ్తా' లేదా 'తరుగు' పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని, అటువంటి వారిపై వెంటనే కేసులు నమోదు చేయిస్తామని సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు. అధికారులు, మిల్లర్లు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. రైతులు తమ ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాల మేరకు ఆరబోసి, శుభ్రపరిచి కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. అలా తెచ్చిన ధాన్యానికి ఎలాంటి కోత లేకుండా పూర్తి మద్దతు ధర కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ రబీ సీజన్‌లో దిగుబడులు పెరిగినప్పటికీ, ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసి సమర్థవంతంగా కొనుగోలు చేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, డీఎస్‌ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్, ఎంపీడీఓ గంగాధర్, తహసీల్దార్ రమేష్, సర్పంచ్ లు ముక్కెర విజయ్, యల్లా సాయిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వైస్ మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు నిలగిరి శ్రీను, మహేష్, శివ, శ్రీనివాస్ రెడ్డి, ఉదయ్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.